01ATP14F_01ATP14F.qxd 14-05-2024 PM 11:06 Page 1






అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 15 మే 2024 | పేజీలు : 04


# జూన్4న ఓట్ల లెక్కింపు.. అప్పటి వరకు అందరూ ఆగాల్సిందే..

- వైసిపి, టిడిపిలలో ఎవరి ధీమా వారిదే..
- అంతు పట్టని ఓటర్ల నాడి
- స్ట్రాంగ్‌రూములో భద్రంగా దాచిన ఈవిఎంలు
- ఓట్ల లెక్కింపు అనంతపురం, హిందూపురంలలో..



స్ట్రాంగ్ రూమ్‌లో ఈవిఎంలు భద్ర పరిచిన దృశ్యం

**అనంతపురం, మే 14 ప్రభాతవార్త బ్యూరో**

ఎన్నికల ఫలితాలపై అధికార వైసీపీలను, ప్రతిపక్ష టిడిపి కూటమిలోనూ తామే అధికారంలోకి వస్తామని ఎవరి లెక్కలు వారు చెబుతున్నారు. ఎవరి ధీమాలు వారికి ఉన్నాయి. గ్రామీణ ప్రాంత ఓటర్లు వైసీపీ వైపు, పట్టణ ప్రాంత ఓటర్లు టిడిపి వైపు మొగ్గుచూపే అవకాశం ఉందని మొదటి నుంచి పోలింగ్ తరలి తరువాత ఓటర్ల నాడిపట్టడం కష్టంగా ఉందని, వాళ్లు ఎటువైపు మొగ్గ చూపారు అర్థం కావడం లేదని పరిశ్శలకులు, సైతం తలలు పట్టుకున్నారు. ఇటు వైసీపీ, అటు టిడిపి కూటమి ఎవరికి వారు తమకు 110 పైగానే అసెబ్లీ సీట్లు వస్తాయని ధీమాగా చెబుతున్నారు. మే 13 తేదిన పోలింగ్ ముగిసింది. ఈవిఎంలన్నీ సోమవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత స్ట్రాంగ్ రూములు చేరుకున్నాయి. ఈవిఎంలను స్ట్రాంగ్ రూమ్‌కు చేర్చేందుకు ఎన్నికల సిబ్బంది పడిన అవస్థలు వర్ణనాతీతం. సాయంత్రం 6 గంటలకు సాయంత్రం ఏడు గంటలకు పోలింగ్ ముగిసినా వెహికల్ రావడం ఆలస్యంగా రావడతో మహిళా సిబ్బంది, ఎన్నికల అధఙకారులు పడిన అవస్థలు చెప్పలేనివి, ఏది ఏమైనా ఈవిఎంలు స్ట్రాంగ్ రూమును చేరుకున్నాయి. శ్రీ సత్యసాయిజిల్లాకు సంబంధించి అని నియజకవర్గాల ఈవిఎంలు హిందూపురం ప్రాంతంలోని స్ట్రాంగ్ రూములకు చేరుకున్నాయి. అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఈవిఎంలు అనంతపురంలోని జెఎన్‌టియు కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌ను చేరుకున్నాయి. దీన్ని బట్టి ఓట్ల లె క్కింపులు హిందూపురం, అనంతపురంలో జరుగుతాయి. రెండు చోట్ల ఓట్ల లెక్కింపు రోజు నుంచి ఉంటుంది.. గతంలో ఓట్ల లెక్కింపు అనంతపురంలోని జెఎన్‌టియు కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలలోనే ఉండేది. కొత్త జిల్లాలు రావడంతో మార్పులు చేర్పులు జరిగాయి. ఎన్నికల్లో ఏ అభ్యర్థులను ఎన్నుకోవాలి అన్నది పో లింగ్ రోజు తేల్చివేశారు. ఓటర్లు ఫలితం కోసం 4వ తేదిన వరకు వేసి చూడాల్సి న పరిస్థితి నెలకొంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాలకు, రెండు లోక్ సభ స్థానాలకు ఎట్టకేలకు ఎన్నికలు పూర్తయ్యాయి. పో టాపోటీగా సాగిన ఎన్నికల సమరం ముగిసింది. ఇక ఓట్ల లెక్కింపు కోసం నేతలు 20 రోజులపాటు ఎదురు చూడాల్సి న పరిస్థితి నెలకొన్నది. లోక్ సభ ఎన్నికలు మొత్తం ఏడు దశల్లో జరుగుతున్న సంగతి తెలిసిందే. జూన్ 4(మంగళవారం) ఇప్పటికే స్ట్రాంగ్ రూంల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. కేంద్ర బలగాలతోపాటు సిసి కెమెరాల నిఘాలో పర్యవేక్షిస్తున్నారు. ఫలితాల టెన్షన్, ఉపశమనం కోసం నేతల ట్రిప్పులు.. ప్రజలు ఎవరిని తమ ప్రతినిధిగా ఎన్నుకున్నారో తెలియాలంటే మరో మూడు వారాలు ఆగాల్సిందే

# స్ట్రాంగ్ రూములకు చేరిన ఈవిఎంలు

## స్ట్రాంగ్ రూములకు సీలింగ్ వేసే ప్రక్రియ పూర్తి

- ప్రజలు, ఎన్నికల అధికారులు, సిబ్బంది, మీడియా మిత్రులు మంచి సహకారం అందించారు
- ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు - జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్






**అనంతపురం కలెక్టరేట్, మే 14 ప్రభాతవార్త**



అనంతపురం నగరంలోని జెఎన్‌టియులో సోమవారం సాధారణ ఎన్నికల దృష్ట్యా పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల కోసం ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల్లో పోల్డ్ ఈవిఎంలను భద్రపరిచి సీలింగ్ వేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్‌తో కలిసి గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల, అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు మనీష్‌సింగ్, అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గం జిల్లాలోని రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు సి.అజయ్‌నాథ్ ఝ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ పూర్తయి సోమవారం తెల్లవారుజామున నగరంలోని జెఎన్‌టియులో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రాలకు ఈవిఎంలు చేరాయన్నారు. ఇక్కడే స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు మనీష్‌సింగ్, సి.అజయ్‌నాథ్ ఝులు స్ట్రాంగ్ రూముల సీలింగ్ ప్రక్రియను పరిశీలించారని, ఇందులో అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా పాల్గొన్నారన్నారు. స్ట్రాంగ్ రూములోనయంత్రాలు సరిగా వున్నాయా అనేది యంత్రాల సంఖ్యను పరిశీలించారని, ఏ పోలింగ్ కేంద్రానికి ఏ సంఖ్య వెళుతుంది అనేది ఇంతకుముందు వివరాలు ఇవ్వడం జరిగిందని, దానిని వారు సరిచూసుకున్నారన్నారు. సీలింగ్ ప్రక్రియను చూసుకుని దానిపై వారు సంతకాలు కూడా పెట్టారని, తరువాత ఎన్నికల పరిశీలకులు ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం స్క్రూటినీ ప్రక్రియను చేశారని, సజావుగా ప్రక్రియ జరిగిందన్నారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు జిల్లా ప్రజలందరూ, ఎన్నికల అధికారులు, సిబ్బంది, మీడియా మిత్రులు మంచి సహకారం అందించారన్నారు. జిల్లాలోని ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగిందని, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేశారు. చిన్న చిన్న సంఘటనలు జరిగినా పోలింగ్ ప్రక్రియకు ఎక్కడా ఎటువంటి ఇబ్బంది రాలేదని, పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్ క్యాస్టింగ్ చేయడం ద్వారా ఎంతగానో ఉపయోగపడిందని, పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. జిల్లాలోని పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూముల్లో సీలింగ్ వేసే ప్రక్రియను సజావుగా పూర్తి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి, నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, అడిషనల్ ఎస్‌పి విజయభాస్కర్‌రెడ్డి, రిటర్నింగ్ అధికారులు జి.వెంకటేష్, రాణిసుస్మిత, వసంతబాబు, వెన్నెల శ్రీను, జి.శ్రీనివాసులరెడ్డి, కరుణకుమారి, రాంభూపాల్‌రెడ్డి, పార్లమెంటరీ నియోజకవర్గం ఏఆర్ఒ రమేష్‌రెడ్డి, నోడల్ అధికారులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దాడులతో అట్టుడికిన తాడిపత్రి

## :పరస్పరం రాళ్లదాడులకు వేదికగా మారిన కాలేజీ గ్రౌండ్

## : భారీగా మొహరించిన పోలీసులు..గంటల కొలది ఉత్కంఠ



కళాశాల మైదానంలో గుమిగూడిన అల్లరి మూకలు



ఎమ్మెల్యే ఇంటికి రక్షణగా నిలిచిన స్పెషల్ పార్టీ




పెద్ద ఎత్తున తరలివస్తున్న ప్రత్యేక పోలీసులు



ఎమ్మెల్యే ఇంటి ముంగిట పరిస్థితి

తాడిపత్రి, మే 14, ప్రభాతవార్తః సోమవారం జరిగిన ఎన్నికల వేడి తాడిపత్రిని రావణకాష్టం చేసింది. మంగళవారం పరస్పరం రాళ్లదాడితో అట్టుడికింది. రాగితోటపాళెం ఏజెంట్‌గా తమ వైపు కూర్చున్న వ్యక్తిపై దాడి చేశారనే సమాచారం మేరకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మంగళవారం ఉదయం తన అనుచరులతో తెదేపా నాయకుడు సూర్యముని ఇంటి వద్దకు వెళ్లారు. అక్కడ అనుచరుల మధ్య జరిగిన దాడిలో ఇరువర్గాల వారు గాయపడ్డారు. అనంతరం అక్కడి నుంచి ఎమ్మెల్యే తన ఇంటికి వచ్చిన తర్వాత విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి సూర్యమునికి మద్దతుగా పోలీసు స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. పోలీసులకు వ్యతిరేకంగా నిరసన నినాదాలు చేస్తూ రోడ్డుమీద బైఠాయించారు. వీరి ఆందోళనలో సూర్యముని, కాకర్ల రంగనాథ్ తమ అనుచరులతో కలసి పాల్గొని ఎమ్మెల్యే ఇంటి మీదకు వెళదామని అక్కడి నుంచి పెద్ద ఎత్తున బయలుదేరారు. వీరిని నిలువరించడానికి ఎస్పీ పెద్ద ఎత్తున పోలీసులను తరలించి అశోక్ పిల్లర్ వద్ద టియర్ గ్యాస్ ప్రయోగించారు. అయినా పోలీసులు కట్టడి చేయలేకపోయారు. వందలాది మంది వీరి అనుచరులు జేసీ ప్రభాకర్‌రెడ్డి ఇంటి వద్దకు చేరుకున్నారు. తాజా మాజీ ఎమ్మెల్యేల ఇళ్ల మధ్యన ఉన్న జూనియర్ కళాశాల మైదానంలో పెద్ద ఎత్తున జేసీ తరపున తరలివచ్చిన జనం ఎమ్మెల్యే ఇంటివైపు దూసుకొస్తూ రాళ్ల వర్షం కురిపించారు. ప్రత్యేక పోలీసుల దళం అడ్డుకున్నా ఆప లేకపోయారు. భాష్పవాయువు ప్రయోగించినా ప్రయోజనం లేకుండా పోయింది. ఇరు వర్గాల వారు ఒకరి మీదికి మరొకరు పెద్దఎత్తున బాణాసంచా కాల్చి విసిరి వేసి నిలువరించే ప్రయత్నం చేశారు. పోలీసులు ఎంత ప్రయత్నం చేసినా దాదాపు నాలుగు గంటల పాటు ఈ దాడులు కొనసాగాయి. ఈ దాడుల్లో ఓ పోలీసు ఉన్నతాధికారితో పాటు సీఐ మురళీకృష్ణ, వైకాపా కార్యకర్త నాగేశ్వరరెడ్డిలకు తీవ్రగాయాలయ్యాయి. పరిస్థితి ( మిగతా 4లో )

# 100 రోజులు ప్రజలతో మమేకం

- ఎన్నికల్లో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు : ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, మే 14 ప్రభాతవార్త**

సుదీర్ఘంగా 100 రోజులు పైబడి ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రచారం నిర్వహించిన అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఎన్నికల ప్రక్రియ సోమవారంతో ముగియడంతో మంగళవారం కుటుంబీకులతో కలిసి ఆనందంగా గడిపారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న అనంత వెంకటరామిరెడ్డి ఎన్నికల ప్రచారానికి జనవరి 27న శ్రీకారం చుట్టారు.

సుదీర్ఘంగా ప్రజలతో మమేకమవుతూ కుటుంబీకులకు అందుబాటులో లేకుండా పోయారు. నామినేషన్ల ప్రక్రియ ముగినప్పటి నుంచి ఎమ్మెల్యేకు తోడుగా కుటుంబీకులు సైతం ప్రతి ఇంటి గడపకు వెళ్లి ఐదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ మరోమారు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గెలిపించి, ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిన చేసుకుందామని ప్రజలకు వివరించారు. పార్టీ శ్రేణులకు నిరంతరం అందుబాటులో ఉంటూ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఇంటికీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డితోపాటు కుటుంబీకులు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. సోమవారం ఎన్నికల ప్రక్రియ ముగియడంతో మంగళవారం ఎమ్మెల్యే అనంత వెంకరామిరెడ్డి కుటుంబీకులతో మమేకమై ఆనందంగా గడిపారు. తన మనుమరాలితో సంతోషంగా గడిపారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డితోపాటు సోదరులు అనంతసుబ్బారెడ్డి, అనంత మాలతి, అనంత చంద్రారెడ్డి, అనంత సువర్ణ దంపతులు, కుమార్తెలు నవ్వత, సోదరుని కుమార్తె మేఘనతోపాటు మనవళ్లతో కలిసి రిలాక్స్‌గా కనిపించారు. ఐదేళ్లపాటు తోడుగా ఉ ండటమే కాకుండా ఎన్నికల ప్రక్రియలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందించినసహకారం, సంక్షమ్రం, అభివృద్ధి మరోమారు వైసీపీ ప్రభుత్వాన్ని తీసుకురావడమే కాకుండా అనంతపురం నగరంలో విజయంసాధించబోతున్నామని తనను కలిసిన పార్టీ నేతలతో ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.



కుటుంబీకులతో ఎమ్మెల్యే అనంత

# రాప్తాడులో మనం గెలవబోతున్నాం

- పార్టీ నేతలతో మాజీ మంత్రి పరిటాల సునీత
- వ్యవసాయ క్షేత్రంలో పర్యటిస్తూ బిజీగా సునీత



పార్టీ నాయకులతో మాజీ మంత్రి పరిటాల సునీత



మనవడు, మనవరాళ్లతో పరిటాల సునీత

**అనంతపురం, మే 14 ప్రభాతవార్త బ్యూరో**

ఈ ఎన్నికల్లో అంతా బాగా పని చేశారు. రాప్తాడులో మనం గెలవబోతున్నాం.. ఇక నుంచే మన బాధ్యత ఇంకా పెరుగు తుం ది. ఇవి మాజీ మంత్రి పరిటాల సునీత అన్న మాటలు. ఉత్క ఠ భరితంగా సాగిన పోలింగ్ సోమవారం అర్థరాత్రితో ముగి సింది. మంగళవారం ఉదయం సునీత కనగా నపల్లి మండలం నరసంపల్లి సమీపంలోని వ్యవసాయ కేంద్రంలో నేతలతో సమావే శమయ్యారు. కాసేపు ఆమె పొలాలన్నీ పరిశీలించిన అనంతరం నాయకులతో సమావేశ మయ్యారు. వెంకటాపురం గ్రామంలో రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల నాయకులతో సమావేశం నిర్వహించారు. అనం తరం అనంతపురం క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులతో మహిళా నాయకురాళ్లతో మాట్లాడారు. గ్రామాల వారిగా పోలింగ్ ఎలా జరిగింది. ఎక్కడెక్కడ ఎంత ఓటింగ్ జరిగిందన్నది తెలుసుకున్నారు. ఎంత వరకు మెజార్టీ రావచ్చని ఆరాతీశారు. అలాగే నాయకులు ఎక్కడెక్కడ బాగా పని చేశారు. ఏమైనా సమస్యలు ఎదురయ్యాయా వంటి అంశాల గురించి తెలు సుకున్నారు. మన కీలకమైన ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేసు కున్నామని, ఇక నుంచి మన బాధ్యత మ రింత పెరుగుతుందన్నారు. మనం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాల్సి న అవసరం ఉందన్నారు. కార్యకర్తలతో సమావేశం తర్వాత అనం తపు రంలోని తన నివాసంలో మను వడు పరిటాల రవీంద్ర, మనవ రాలు అమైరా రవీంద్రతో సరదాగా గడిపారు.

# టిడిపిలోని మహిళలు కూడా ఫ్యాన్ గుర్తుకు ఓటేశారు

- ప్రతిపక్షాలు 14వేల ఓట్లు తొలగించినా.. ఆర్ఓలను మార్చినా.. వారి ఎత్తులను ప్రజలు చిత్తు చేశారు..
- మరో ఐదేళ్లు అవకాశం ఇస్తున్నందున నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా.. - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**రాప్తాడు, మే 14 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా రాప్తాడులో మళ్లీ బంపర్ మెజార్టీతో తాను గెలవ బోతున్నానని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం అనంతపురంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. రాప్తాడు నియోజకవర్గంలో ఏకపక్షంగా వైఎస్ఆర్‌సిపి అనుకూలంగా ఓటింగ్ జరిగింది. ఉదయం నుంచే మహిళలు ప్రతి బూతు వద్ద బారులు తీరారు. 9 గంటలకే రాష్ట్ర వ్యాప్తంగా జగన్ ప్రభంజనం వీస్తోందనేది అర్థమైంది. వృద్ధులు, మహిళలు అత్యధిక సంఖ్యలో పోలింగ్ బూతుల వద్ద బారులు తీరడం, స్వచ్ఛందంగా ఓటర్లు ఇళ్ల నుంచి వచ్చి ఓట్లు వేయడం వంటివి గమనిస్తే జగన్‌మోహన్‌రెడ్డి అనే వ్యక్తి లేకపోతే తమకు పథకాలు ఇచ్చే దిక్కులేదని నిర్ణయం తీసుకున్నట్లు అర్థమవుతోందన్నారు. మాజీ మంత్రి పర ఇటాల సునీత ఆమె కుమారుడు, తమ్ముళ్లు పోలింగ్‌బూత్‌ల్లోకి వెళ్లే ప్రయత్నం చేశారు. రామగిరి మండలం కొండాపురంలో ప్రజలు తిరగ బడ్డారు. ప్రశాంతంగా జరుగుతున్న పోలింగ్‌ను అడ్డుకునే ప్రయత్నాలు చేశారు. అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేం ద్రాల్లో పేలవమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. నా కుటుంబ సభ్యులు ఓటర్లు తొలగి ంచారు. మైనార్టీ ఓట్లను పెద్ద ఎత్తున తొలగించారు అని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. మెజార్టీ తగ్గించగలుగు తారేమోగాని ఫ్యాన్ ప్రభంజనాన్ని ఆపలేరు. పోలింగ్ రోజు మధ్యాహ్నానికే ప్రతిపక్ష పార్టీ చేతులెత్తేసింది. చాలా బూత్‌ల్లో పోలింగ్ సరళిని గమనించి టిడిపి ఏజెంట్లు బయటకు వచ్చిన పరిస్థితులు కనిపిం చాయి. అనంతపురం రూరల్, ఆత్మకూరు, చెన్నేకొత్తపల్లి మండలా ల్లోనే 30 వేల మెజార్టీ వచ్చే పరిస్థితి నెలకొంది. ప్రతి ఎన్నికలోనూ టిడిపికి మెజార్టీ వచ్చే రామగిరి మండలంలో ఈ సారి వైఎస్ఆర్‌సిపికే మెజార్టీ రాబోతోంది అన్నా రు. రాప్తాడు, కనగాన పల్లి మండలాల్లోనూ ఎప్పటి లాగానే వైఎస్ఆర్ సిపికి మెజార్టీ రాబోతోంది. ఎమ్మె ల్యే ధీమా వ్యక్తం చేశారు. జగన్ ఐదేళ్ల కష్టానికి ప్రజల ంతా ఆయనకు అండగా నిలిచారనేది పోలింగ్ సరళిని బట్టి చూస్తే అర్థమ వుతోంది. ప్రతి సామాజిక వర్గమూ దన్నుగా నిలిచింది. రాప్తాడును జగన్‌కు కానుకగా ఇవ్వాలనే పట్టుదలగా పని చేశారు. ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి పోలింగ్ కేంద్రాలకు వచ్చేలా చర్యలు తీసుకున్న వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు, నాయకులు, శ్రేణులకు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఐదేళ్లు తమకు సేవ చేసే అవకాశం కల్పించి, మరో ఐదేళ్లు అవకాశం కల్పించ బోతున్న నియోజకవర్గ ప్రజలకు జన్మజన్మలా రుణపడి ఉంటానని చెప్పారు. రాబోయే ఐదేళ్లు కూడా జగనన్న నేతృత్వంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పను లు చేపట్టబోతున్నం. రాప్తా డు నియోజకవర్గానికి ఏదైనా మేనిఫెస్టో ఇచ్చానో అవన్నీ అమలు చేస్తాం. ఇప్పటికే చేపట్టిన చేపట్టిన అభివృద్ధి పనులన్నింటినీ పూర్తి చేస్తాం. వైఎస్ఆర్‌సిపికి రాప్తాడు నియోజకవర్గం కంచుకోటలా మార్చేస్తాం. రాప్తాడు ప్రజల గళాన్ని మరోమారు అసెంబ్లీలో వినిపించబోతున్నారు.



మాట్లాడుతున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

02ATP14_02ATP14.qxd 14-05-2024 PM 10:15 Page 1



# కార్యకర్తల రుణం తీర్చుకోలేనిది

### -వారికెపుడూ అండగా ఉంటాము

### -ప్రజావేదిక కార్యకర్తల అత్మీయ సమావేశంలో అమిలినేని సురేంద్రబాబు



కార్యకర్తల అత్మీయ సమావేశంలో ప్రసంగిస్తున్న టిడిపి అభ్యర్థి అమిలినేని

కళ్యాణదుర్గం, మే 14 ప్రభాతవార్త

ఎన్నికల సంగ్రామంలో తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు అలుపెరగని పోరాటపటిమను ప్రదరి ్శంచిన ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల రుణం తీర్చుకోలేనిదని, కళ్యాణ "దుర్గం" కోటలో తెలుగుదేశం పార్టీని దుర్భేధ్యంగా రక్షించుకుంటున్న తెలుగుదేశం పార్టీ కుటుంభ సభ్యులందరికీ తాను రుణపడి ఉంటామని, అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం రాత్రి ప్రజావేదికలో నియోజకవర్గ కార్యకర్తల అత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ వైకాపా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని, ఓటమి భయంతో దౌర్జన్యాలకు పాల్పడటం సరికాదని అన్నారు. టిడిపి కార్యకర్తలపై దాడులు చేసి, వైకాపా ఓటమి ముందే అంగీకరించారని ఎద్దేవా చేశారు. పోలీసులభద్రతా వైఫల్యం వల్లనే వైసిపి దాడులకు తెగబడ్డారని అవేదన వ్యక్తం చేసారు. ఎవరెన్ని కుయుక్తులు పన్నినా తెలుగుదేశం పార్టీ కుటుంభ సభ్యులందరి సహాకారంతో మంచి మెజారిటీతో గెలవబోతున్నట్లు హర్షధ్వనాల మధ్య పేర్కొన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజలు చూపుతున్న అదరాభిమానాలు అపూర్వమని, వారి అభ్యున్నతి కోసం పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గవ్యాప్తంగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మడకశిరలో పోటెత్తిన ఓటర్లు

### - 87.5శాతం పోలింగ్..

### - వెనకబడిన ప్రాంతమైన ఓటు వినియోగంలో తగ్గేదే లేదు..

మడకశిర టౌన్, మే 14 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గంలో పార్లమెంట్ శాసనసభకు జరిగిన ఎన్నికల్లో 87.5శాతం పోలింగ్ నమోదయి. జిల్లాలో రెండో స్థానంలో నిలిచింది. జిల్లాలోనే వెనుకబడిన ప్రాంతంగా పేరొందిన మడకశిర నియోజకవర్గం ప్రజలు మాత్రం ప్రజాస్వామ ్య మనుగడకు ఆయుధమైన ఓటును వినియోగించడంలో మాత్రం తగ్గేదే లేదు అంటూ ప్రతి ఎన్నికల్లోను ముందు ఉండడం విశేషం. సహజంగా వెనుకడిన ప్రాంతాల్లో పోలింగ్ శాతం తక్కువగా ఉంటుందన్న భావన నెలకొంది. అయినా మడశికర నియోజకవర్గంలో మాత్రం ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఏ మాత్రం వెనుకబడలేదని పట్టణ ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తూ ఉండడం విశేషం. ఎందుకంటే ఇక్కడ వలస ఓటర్లు వేలాదిగా ఉన్నారు. అయినా ఓటు సమయానికి నేరుగా వచ్చి ఓటు వినియోగించుకోవడం ఈ ప్రాంత ప్రజల ఆవశ్యతగా భావించడం నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తూ ఉంది. నియోజకవర్గంలో 2,10,804 ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 1,05,760 మంది, మహిళలు 1,05,043 ఉన్నారు. ఇందులో ప్రధానంగా పురుషులు 93,487, మహిళలు 91,037 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం మీద 1,84,524 మంది తమ ఓటు హక్కును వినియోగించుకొని 87.5శాతంగా నమోదు చేసుకోవడం విశేషం. ఏది ఏమైనా గణనీయంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటూ ప్రతి ఎన్నికల్లోను ఓటు శాతం పెరుగుతూ ఉండడం కూడా ఓటర్ల చైతన్యానికి నిదర్శనంగా నిలుస్తుంది.

# పుట్టపర్తి నియోజకవర్గంలో 86.27% పోలింగ్ నమోదు

పుట్టపర్తిటౌన్, మే 14, ప్రభాతవార్త

పుట్టపర్తి నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,10,046 ఉండగా, అందులో పురుషులు 1,04,164 మంది ఉండగా, 90,962 మంంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 106886 మంది మహిళల ఓట్లు ఉండగా, 91,126 మంది, 12 మంది ట్రాన్స్ జెండర్లు ఉండగా, వారి 5 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కోవెలగుట్టపల్లిలో గల 94వబూత్‌లో గరిష్టంగా 96.11% పోలింగ్ నమోదు కాగా, అత్యల్పంగా పుట్టపర్తి మున్సిపాలిటీలో గల 96వ పోలింగ్ బూత్‌లో 44.32% కనిష్టపోలింగ్ నమోదైంది. గత ఎన్నికలతోపోలిస్తే ఈ ఎన్నికలలో నియోజకవర్గ వ్యాప్తంగా అత్యధికంగా పోలింగ్ నమోదైనట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. ప్రధానంగా యువత, మహిళలు, ఉద్యోగులు,తటస్త ఓటర్ల ఓట్లే ఈ ఎన్నికలలో కీలకంగా మారనున్నాయి. వైసిపి, టిడిపి మధ్యనే తీవ్ర పోటీ నెలకొంది. అధికంగా పోలైన ఓట్ల శాతాన్ని బట్టి గెలుపోటములను పరిశీలకులు బేరీజు వేస్తున్నారు. ఈ ఎన్నికలలో ఎవరు గెలిచినా మూడు వేల నుండి 5 వేల ఓట్ల లోపు గెలుపోటములు ఉండనున్నట్లు పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఇరుపార్టీల నాయకులు ఓటర్ల పోలింగ్ సరళిని బట్టి గెలుపోటములను అంచనాలు వేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ జూన్ 4న ఓటర్ల తీర్పు ఎలా ఉంటుందనేది వేచి చూడాల్సింది.

# రూరల్ సీఐ వాహనాన్ని ఢీ కొన్న లారీ

### - ప్రమాదంలో సీఐ, డ్రైవర్‌కి గాయాలు



బోల్తా పడ్డిన పోలీస్ వాహనం

గాయపడిన సిఐ, డ్రైవర్

రాయదుర్గం, మే 14 ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని గూబనపల్లి సమీపంలో మంగళవారం తెల్లవారుజామున రాయదుర్గం రూరల్ సీఐ శ్రీనివాసులు ప్రయాణిస్తున్న కారును లారీ ఢీ కొట్టింది. ఈ సంఘటనలో సీఐ శ్రీనివాసులతో పాటు డ్రైవర్‌కు తీవ్ర గాయాలైయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది క్షతగాత్రులను కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం అనంతపురంకు తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు సమాచారం. కళ్యాణదుర్గం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రశాంతంగా ఎన్నికలు జరగడం పట్ల హర్షం

కణేకల్లు, మే 14 ప్రభాతవార్త:

మండల పరిధిలోని యర్రగుంట మేజర్ గ్రామ పంచాయితీలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగడం ఎంతో హర్షించదగ్గ విషయమని గ్రామ సర్పంచ్ వన్నూరమ్మ పేర్కొన్నారు. మంగళవారం ఆమె ఓ ప్రకటన విడుదల చేస్తూ యర్రగుంట గ్రామంలో అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికలు సోమవారం జరిగాయని ఈ పోలింగ్‌లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామంలోని ప్రజలు ఓటు హక్కు వినియోగించుకున్నందుకు ప్రతి ఒక్కరికి ఆమె పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఉదయం 7గంటల నుండి సాయంకాలం 6గంటల వరకు ఓటర్లు ఎంతో సహనంతో, ఓపికతో ఏగొడవలకు తావివ్వకుండా ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. ఈ ఎన్నికలకు సహకరించిన అధికారులకు మరియు పోలీసులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధాన ఉత్సవాలు

కణేకల్లు, మే 14 ప్రభాతవార్త:

జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 331వ ఆరాధన గురుపూజ మహోత్సవం కణేకల్లు మండలంలోని యర్రగుంట గ్రామంలో ఘనంగా నిర్వహించబడునని ఆలయ అర్చకులు విజయేంద్ర ఆచారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 16న రాత్రి భజన కార్యక్రమం 17వ తేదీన ఉదయం గంగపూజ, గణపతిపూజ, పంచామృత అభిషేకం, శ్రీ బ్రహ్మేంద్ర స్వాముల దీక్ష ఇరుముడి కార్యక్రమం, మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ, సాయంకాలం 4గంటలకు శ్రీ వీరబద్రస్వాముల చిత్రపటాన్ని ఊరేగింపు కార్యక్రమం జరుపబడునని తెలిపారు. పై కార్యక్రమాలకు భక్తాదులు, గ్రామ ప్రజలు విరివిగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేసి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆయన తెలిపారు.

# దాడిని ఖండించిన మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ఆర్‌సిపి మండల నాయకులు

బెలుగుప్ప, మే 14 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో సోమవారం జరిగిన ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి నాయకులు సింగిల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, బాబు రెడ్డి, పెద్దన్నపై జరిగిన దాడిని మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు ఖండించారు. మంగళశారం వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ..ఎన్నికల్లో టిడిపి పార్టీ ఓటమి పాలవుతుందన్న ఉద్దేశ్యంతో వైసీపీ నాయకులుపై టిడిపి నాయకులు, కార్యకర్తలు దాడులు నిర్వహించారని ఇది పద్దతి కాదని ఇలాంటివి మానుకోవాలని వైఎస్ఆర్‌సిపి మ ండల నాయకులు హితవు పలికారు. దాడిలో గాయపడిన వైఎస్ఆర్‌సిపి నాయకులను ఎంపి అభ్యర్థి శంకర్‌నారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వర్‌రెడ్డి, నాయకుల ఇంటికి పోయి వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉరవకొండ నియోజకవర్గంలో 85.78శాతం పోలింగ్

### -ఓటు హక్కును వినియోగించుకున్న 1,92,441 మంది ఓటర్లు



బారులు తీరిన మహిళా ఓటర్లు (ఫైల్)

ఉరవకొండ, మే 14 ప్రభాతవార్త

ఉరవకొండ-149 అసెంబ్లీ నియోజకవర్గంలో 85.78శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 2,24,339 మంది ఓటర్లలో 1,92,441 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 96,241 మంది పురుషులు, 96,182 మంది మహిళలు 18 మంది థర్డ్ జండర్ ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గంలో అత్యధికంగా కూడేరు మండలంలో అత్యధికంగా 90.24శాతం పోలింగ్ నమోదైంది. ఈ మండలంలో 32,264 మంది ఓటర్లు ఉండగా 29,117 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో 14,626 మంది పురుషులు, 14,488 మంది మహిళలు, ముగ్గురు థర్డ్ జండర్ ఓటర్లు ఓటర్లు ఉన్నారు. బెలుగుప్ప మండలంలో 86.67శాతం పోలింగ్ నమోదైంది. ఈ మండలంలో 36,443 మంది ఓటర్లు ఉండగా 31,587 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో 15,889 మంది పురుషులు, 15,698 మంది మహిళలు ఉన్నారు. వజ్రకరూరు మండలంలో 83.98శాతం పోలింగ్ నమోదు అయింది. ఈ మండలంలో 43,484 మంది ఓటర్లు ఉండగా 36,519 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో 18,384 మంది పురుషులు, 18,132 మంది మహిళలు, ముగ్గురు థర్డ్ జండర్ ఓటర్లు ఉన్నారు. విడపనకల్లు మండలంలో 83.24శాతం పోలింగ్ నమోదైంది. ఈ మండలంలో 44,227 మంది ఓటర్లు ఉండగా అందులో 38,142 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో 19,363 మంది పురుషులు, 18,773 మంది మహిళలు, ఆరుగురు థర్డ్ జండర్ ఓటర్లు ఉన్నారు. ఉరవకొండ మండలంలో అత్యల్పంగా 81.03శాతం పోలింగ్ నమోదైంది. ఈ మండలంలో 67,921 మంది ఓటర్లు ఉండగా 57,076 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో పురుషులు 27,979 మంది, మహిళలు 29,091 మంది, ఆరుగురు థర్డ్ జండర్ ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గానికి గుండెకాయ లాంటి ఉరవకొండ పట్టణంలో 77.69శాతం పోలింగ్ నమోదు కావడం విశేషంగా చెప్పాలి. పట్టణంలో 30,697 మంది ఓటర్లు ఉండగా 23,849 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో 11,380 మంది పురుషులు, 12,468 మంది మహిళలు, ఒకరు థర్డ్ జండర్ ఓటరు ఉన్నారు. గత 2019 ఎన్నికల్లో 85.88శాతం పోలింగ్ నమోదైంది. నాడు 2,15,744 మంది ఓటర్లు ఉండగా 1,85,300 మంది ఓటుహక్కును వినియోగించున్నారు. గత ఎన్నికలతో పోల్చితే ఈ ఎన్నికల్లో 0.10శాతం మాత్రమే పోలింగ్ తగ్గింది.

# ఘనంగా శ్రీషిరిడిసాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు



బాబా చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు చేసిన దృశ్యం

గుత్తి, మే 14 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని శ్రీషిరిడిసాయిబాబా దేవస్థానం 31వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బాబా విగ్రహానికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు గావించారు. అదేవిధంగా ముత్తైదువులు వేణుగోపాలస్వామి దేవాలయం నుండి పూర్ణకుంభకలశాలతో ప్రదర్శన గావించి శ్రీషిరిడిసాయిబాబా ఆలయం వరకు కొనసాగించారు. కాగా బుధవారం సాయిదీక్షాపరులకు ఇరుముడి కార్యక్రమం, సాయంత్రం రథోత్సవం నిర్వహిస్తామని దేవస్థానం కమిటీ పేర్కొంది. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# పత్రికా వ్యవస్థ పట్ల గౌరవం



మాట్లాడుతున్న వైకాపా కన్వీనర్ హుసేన్‌పీరా

గుత్తి, మే 14 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా నిలిచే పత్రికావ్యవస్థ పట్ల తమకు గౌరవం వుందని వైకాపా పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన పోలింగ్‌లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఓ దినపత్రిక విలేకరి ఓ పార్టీకి మద్దతుగా ప్రచారం చేస్తుండడంతో తాము అడ్డుకున్నామే తప్పా ఎలాంటి దాడికి పాల్పడలేదన్నారు. అయితే తమపట్ల సదరు పత్రిక అసత్య ప్రచారాలు ప్రచురించారని ఆయన అన్నారు. పాత్రికేయులు, పత్రికావ్యవస్థ పట్ల తమకు గౌరవం వుందని ఆయన తెలియచేశారు. గుత్తిఆర్‌ఎస్‌లో జరిగిన మరొక కార్యక్రమంలో గుత్తి వైకాపా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మంజునాథరెడ్డిలు మాట్లాడుతూ టిడిపి అభ్యర్థి సోదరుల బెదిరింపులకు తాము భయపడబోమని వారి అరాచకాలు సహించబోమని వారు పేర్కొన్నారు. తమ కార్యకర్తలను అన్నివిధాలుగా సంరక్షించుకుంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# దుర్గంలో 86.96%పోలింగ్.....

రాయదుర్గం, మే 14 ప్రభాతవార్త:

రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా సోమవారం జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో 86.96% పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రాయదుర్గం అర్బన్ నందు 53,439ఓటర్లకు గాను 43,038మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. రాయదుర్గం రూరల్‌లో 34,548 మంది ఓటరన్లకు గాను 30,613మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. దీంతో 88.61% నమోదైంది. అదే విధంగా డి.హీరేహాళ్ మండలంలో 36,853ఓటర్లకు గాను 33,067మంది ఓటు హక్కును వినియోగించుకోగా 89.73% నమోదైందన్నారు. బొమ్మనహాళ్ మండలంలో 46,680ఓటర్లకు గాను 40,329మంది తమ ఓట్లను సద్వినియోగం చేసుకోగా 86.39% నమోదైంది. కణేకల్లు మండలంలో 53,023మందది ఓటర్లకు గాను 44,969మంది ఓట్లను సద్వినియోగం చేసుకోగా 84.81% నమోదైంది గుమ్మఘట్ట మండలంలో 39,809ఓటర్లకు గాను 35,232మంది ఓటు హక్కును సద్వినియోగం చేసుకోగా 88.50% నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రాయదుర్గం నియోజకవర్గం మొత్తం ఓటర్ల సంఖ్య 2,64352మందికి గాను 2,27,248 తమ ఓట్లను సద్వినియోగం చేసుకోగా మొత్తం రాయదుర్గం నియోజకవర్గంలో స్త్రీ,పురుషుల శాతం 86.96% నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు.

# వాయిదాపడ్డ పంచాయతీ సాధారణ సమావేశం

ఉరవకొండ, మే 14 ప్రభాతవార్త

మంగళవారం జరుగాల్సిన ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం కోరంలేక వాయిదా పడింది. సమావేశానికి కోరంకు సరిపడా వార్డు సభ్యులెవరూ రాకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. సమావేశం మళ్లీ ఎప్పుడు నిర్వహించేది తరువాత ప్రకటిస్తామన్నారు.

# అట్టహాసంగా పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకలు



పయ్యావుల కేశవ్‌కు శాలువాకప్పి గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం

ఉరవకొండ, మే 14 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకలు మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా అట్టహాసంగా జరిగాయి. మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలోని స్వగృహంలో పయ్యావుల కేశవ్‌ను కలిసిన నియోజకవర్గంలోని ఐదు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు శాలువాలుకప్పి పూలమాలలు, గజ మాలలతో ఘనంగా సన్మానించి, బోకేలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పయ్యావుల కేశవ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్‌లను కట్ చేశారు. పెద్ద కౌకుంట్ల గ్రామం పయ్యావుల అభిమానులతో కిటకిటలాడగా పండుగ వాతావరణం నెలకొంది.

# ట్రాక్టర్ బోల్తాపడి హమాలీ మృతి

### -ట్రాక్టర్ ఇంజన్ టైరు పంక్చర్ కావడంతో ప్రమాదం

ఉరవకొండ, మే 14 ప్రభాతవార్త



ప్రమాదంలో మృతి చెందిన సూరి

సూరి (ఫైల్‌ఫోటో)

కాలువ బండ్ల లోడ్‌తో వెళుతున్న ట్రాక్టర్ ఇంజన్ పెద్ద టైరు పంక్చర్ కావడంతో ఒక్కసారిగా ట్రాక్టర్ బోల్తాపడి అందులో ప్రయాణిస్తున్న ఉరవకొండ మండలం చిన్న ముష్టూరు గ్రామానికి చెందిన బోయ సూరి (30) అనే హమాలీ దుర్మరణం పాలైన ఘటన వజ్రకరూరు సమీపంలో మంగళవారం మధ్యాన్నం చోటు చేసుకొంది. ఈ ఘటనను సంబంధించి ప్రత్యక్ష సాక్షులు, పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే... ఉరవకొండ మండలం చిన్నముష్టూరు గ్రామానికి చెందిన చెన్నమల్లి అనే వ్యక్తి ట్రాక్టర్‌లో కాలువ బండ్లు లోడ్ చేసుకొని వజ్రకరూరులో అన్‌లోడ్ చేయడానికి తరలిస్తున్న తరుణంలో వ జ్రకరూరుకు దాదాపు 2 కిలో మీటర్ల దూరంలో ట్రాక్టర్ ఇంజన్ పెద్ద టైరు ఒక్కసారిగా పంక్చర్ కావడంతో డ్రైవర్ పక్కన కూర్చొన్న బోయ సూరి భయంతో కిందకు దూకేశాడని దీంతో ట్రాలీ మొత్తం బోల్తాపడటంతో అందులోని కాలువ బండ్లు అతనిపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి భార్య సునీత ఐదేళ్ళ వయసుగల కుమార్తె మహాశ్రయ, మూడేళ్ళ వయసుగల కొడుకు పవన్‌తేజ్ ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కాగా చిన్నముష్టూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు రాంబాబు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

# బాలుర హై స్కూల్‌లో ఇంటర్ విద్య ప్రారంభం




ఉన్నత పాఠశాల ముఖచిత్రం

గోరంట్ల మే 14 ప్రభాతవార్త

గోరంట్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 2023-2024లో ఇటివల పాస్ అయిన పదవ తరగతి విద్యార్ధిని విద్యార్థులకు ఇంటర్ విద్య ప్రారంభిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు ఎస్ గోపాల్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ రాబోయే విద్యా సంవత్సరం అనగా 24-25లో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గోరంట్లను జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్లస్ గా మార్పుచేస్తు అందులో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపిసి, బైపిసి, సిఈసి, గ్రూపులను ప్రారంభిస్తూ ప్రతి గ్రూపులో 40 మంది విద్యార్దులకు అవకాశం కల్పించిందన్నారు. విద్యార్దులు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా స్దానిక మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ ప్రవేశానికి దరఖాస్తులు చేసు కొవాలన్నారు. కావున ఆసక్తి గల విద్యార్దులు తాము చేరబోయే గ్రూపులకు దరఖాస్తు చేసుకొవాలన్నారు. విద్యార్దులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోరంట్ల వద్ద హజరై ప్రధానోపాధ్యాయులకు తాము చేరబోయే గ్రూపు వివరాలను 9441388610 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కొరారు.

# భక్తిశ్రద్దలతో శ్రీ వాసవీ జయంతి ఉత్సవాలు



శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీదేవి జయంతోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, మే 14 ప్రభాతవార్త

పట్టణంలో వెలసిన శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి అలయంలో శ్రీ వాసవీ జయంతి ఉత్స వాలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం అభిషేకాలు నిర్వహించి, శ్రీ త్రయంబకేశ్వర చెన్నకేశ్వరస్వామి దేవాలయం నుండి పవిత్రమైన కళశాలను ఖడ్గముల వల్లిస్తూ శ్రీ వాసవీ మందిరానికి తీసుకువచ్చారు. అనంతరం మహిళలచే పారాయణం, అనంతరం హోమము, మహామంగళహారతి నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి శోభాయాత్ర నిర్వహించారు.

# భారీ బందోబస్తు నడుమ భద్రపరిచిన ఈవిఎంలు

లేపాక్షి, మే 14 ప్రభాతవార్త

మండల కంద్రానికి సమీపంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఈవిఎంలను పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన జనరల్ అబ్జర్వర్ అన్బుకుమార్, జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబుల సమక్షంలో భద్రపరిచారు. అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈవిఎంలను భద్రపరిచారు. పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఆర్ఒ భాగ్యరేఖ, తదితరుల సమక్షంలో ఈవిఎంలను భద్రపరిచి స్ట్రాంగ్ రూముకు తాళాలు వేసి సీలు వేశారు.



ఈవిఎంలను భద్రపరుస్తున్న దృశ్యం

# గెలుపుపై ఎవరి ధీమా వారిదే...!

### -మెజార్టీ అంచనాల్లో టీడీపీ, వైసీపీ నేతలు -నియోజకవర్గంలో మొదలైన బెట్టింగ్‌ల జోరు

ఉరవకొండ, మే 14 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ప్రధాన అంకమైన పోలింగ్ ప్రక్రియ సోమవారంతో చెదురు మదురు ఘునటల మినహా ప్రశాంతంగా ముగియడంతో ఈ ఎన్నికలో హోరా హోరిగా పోటీపడిన ప్రధాన పార్టీలైన అధికార వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. గెలుపెలాగో ఖాయం అంటున్న వారిరువురు మెజార్టీ ఎంత వస్తుందో అన్న అంచనాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. అధికార వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి జగన్ గాలి వీచిందని నియోజకవర్గంలో వేలకోట్ల రూపాయలతో చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తనకు ప్లస్ అయ్యాయని ఈసారి ఉరవకొండ ప్రజలు తనను ఆశీర్వదించారని తన గెలుపు నల్లేరుమీద నడకేనని ధీమాతో ఉన్నట్లు తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ ప్రభుత్వంపై వ్యతిరేఖత, బీజేపీ-టీడీపీ-జనసేన కూటమి సూపర్ సిక్స్ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టో అందరినీ ఆకర్షించిందని ఇదివరకే నాలుగుసార్లు గెలిపించిన ఈసారి ఆదరించారని 1994 నాటి ఫలితాలు ఈసారి పునరావృతం కాబోతున్నాయని ఉరవకొండలో తాను గెలవడం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని నమ్మకంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక కాంగ్రెస్ అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి సైతం ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభావం బాగా కనిపించిందని పార్టీకు మంచి ఓటింగ్ పర్సంటేజీ వస్తుందని అంచనా వేస్తున్నట్లు తెలియవచ్చింది.



వై.విశ్వేశ్వరరెడ్డి



పయ్యావుల కేశవ్



వై.మధుసూదన్‌రెడ్డి

నియోజకవర్గంలో 2,24,339 మంది ఓటర్లు ఉండగా 85.78శాతం ఓటింగ్ నమోదై 1,92,441 మంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకోవడం తమ పార్టీకు కలిసొస్తుందంటే తమ పార్టీకు కలిసొస్తుందని ఆయా పార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. పయ్యావుల కేశవ్, వై.విశ్వేశ్వరరెడ్డిల మధ్యే ప్రధానంగా పోటీ కొనసాగిన గత 2004 ఎన్నికల్లో 1,51,992 మంది ఓటర్లు ఉండగా 1,07,618 ఓట్లు పోలై 70.81 శాతం ఓటింగ్ నమోదైంది. 2009 ఎన్నికల్లో నియోజకవర్గంలో 1,87,323 మంది ఓటర్లు ఉండగా 1,42,941 ఓట్లు పోలై 76.31 శాతం పోలింగ్ నమోదైంది.

2014 ఎన్నికల్లో నియోజకవర్గంలో 1,93,398 ఓటర్లు ఉండగా 1,65,263 ఓట్లు పోలై 85శాతం ఓటింగ్ నమోదైంది. 2019 ఎన్నికల్లో నియోజకవర్గంలో 2,15,744 మంది ఓటర్లు ఉండగా 1,85,300 ఓట్లు పోలై రికార్డు స్థాయిలో 85.88 శాతం ఓటింగ్ నమోదైంది. గత ఎన్నికలతో పోల్చితే ఈ ఎన్నికల్లో ఓటింగ్ శాతం 0.10 శాతం తగ్గినా ఇరుపార్టీల్లోనూ గెలుపుపై అంచనాలు జోరందుకున్నాయి.

పట్టణంలో 77.69శాతం పోలింగ్ నమోదు కావడంతో తమకే ప్లస్ అవుతుందని ఇరు పార్టీలు అంచనాలు వేస్తున్నాయి. ఇదిలా ఉండగా రాష్ట్రంలోనే అందరి దృష్టిని ఆకర్షించే ఉరవకొండ నియోజకవర్గ స్థానంలో టీడీపీ, వైసీపీ అభ్యర్థుల గెలుపు, మెజార్టీపైన నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే బెట్టింగ్‌ల జోరు ప్రారంభమైందని తెలుస్తోంది. పార్టీలకు చెందిన కొందరు నాయకులతోపాటు బయటి వ్యక్తులు సైతం బెట్టింగ్‌ల్లో పాల్గొంటున్నట్లు తెలుస్తోంది.

03ATP14_03ATP14.qxd 14-05-2024 PM 10:44 Page 1



## స్ట్రాంగ్ రూముల భద్రతను పరిశీలించిన దగ్గుపాటి ప్రసాద్

**- భద్రతపై కొన్ని అంశాలు ఎన్నికల అధికారి దృష్టికి తీసుకెళ్లిన దగ్గుపాటి - ఇన్నిరోజులు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు - విజయంపై మరోసారి ధీమా వ్యక్తం చేసిన దగ్గుపాటి**

అనంతపురం అర్బన్, మే 14 ప్రభాతవార్త

అనంతపురం జెఎన్టియు ఇంజినీరింగ్ కళాశాలలో ఈవిఎంలు భద్రప రిచిన స్ట్రాంగ్ రూములను అర్బన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ పరిశీలించారు. అనంతపురం ఎంపి అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, తెలుగుదేశం పరాష్ట నాయకులు అర్బన్ బ్యాంక్ చైర్మన్ జెఎల్ మురళీధర్, రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గాజుల ఆదెన్న ముఖ్య నాయకులతో క లిసి ఆయన ఈవిఎంల సీలింగ్, అలాగే స్ట్రాంగ్ రూముల సీలింగ్‌ను పరిశీలించారు. అనంతరం జిల్లా రిటర్నింగ్ అధికారితో స్ట్రాంగ్ రూముల భద్రతకు సంబంధి ంచిన పలు అంశాలపై చర్చించారు. 24:7 భద్రత ఉంటుందని రిటర్నింగ్ అధికారి దగ్గు పాటికి వివరించగా, తాము వ్యక్తిగతంగా భద్రత ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందా అని ఆరాతీశారు. దీనిపై నిబంధనలను అనుసరించి నిర్ణయం తీసుకుంటామని రిటర్నింగ్ అధికారి వివరించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ.. ఇన్ని రోజులు నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞ తలన్నారు. కచ్చితంగా తాను విజయం సాధంచబోతు న్నామని, మెజార్టీ ఎంత అన్నది మాత్రం చేస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు అలుపెరుగకుండా పని చేశారన్నారు. మరోవైపు ఎన్నికల్లో అధికా రులు కూడా పూర్తిస్థాయిలో సహకరించారని వారికి కూడా తన ధన్యవాదాలు అని దగ్గుపాటి అన్నారు. మరో 20 రోజుల్లో ఒక మంచి ప్రభుత్వాన్ని మనం ఏర్పాటు చేసుకోబుతున్నామని ఆయన అన్నారు.



స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న దగ్గుపాటి ప్రసాద్



దగ్గుపాటి ప్రసాద్ ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన టిడిపి నేతలు

## జరిగిన పోలింగ్ సరళి ఎన్డీయే కూటమికే విజయావకాశాలు

అనంతపురం మే 14 ప్రభాతవార్త బ్యూరో

నిన్నటిరోజున అనంతపురం జిల్లాలో జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలిం గ్‌లో ఓటర్లు స్వచ్ఛందంగా వచ్చిన ఓటు వినియోగించుకోవడం ఎన్డీయే కూటమికే విజయవాకాశాలు ఉన్నాయని అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రకటన విడుదల చేశారు. గత ఐదేళ్లలో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అవలంభించిన ప్రజావ్యతిరేక విధానాలకు, సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని దివాళా దిశకు నడించినటువంటి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి నిన్నటి రోజున జిల్లా ఓటర్లు స్పష్టమైన ఓటుతో ప్రభుత్వానికి బుద్ధిచెప్పారన్నారు. జిల్లాలోని అన్ని నియో.జకవర్గాల్లోనూ, పార్లమెంట్ ఎన్నికల్లోనూ ప్రజలు తెలుగదేశం పార్టీకి, ఎన్డీయే కూటమికి స్పష్టమైన అదిక్యతను కనబర్చారని, ఈ సంద ర్భంగా జిల్లాలోని ఓటరు మహాశయులకు పేరుపేరునా తెలుగుదేశం పార్టీ తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా పోలింగ్ రోజున ఎన్నిక ప్రక్రియ సజావుగా జరగడానికి సహకరించిన తెలుగుదేశం పార్టీలోని వివిధ స్థాయిల్లో ఉన్నటు వంటి కుటుంబ సభ్యులైన పార్టీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయచున్నారు. మీరు చూపించిన చొరవ తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ మరువదని, రాబోయే రోజుల్లో కష్టపడిన వార ందరికీ మంచి రోజులు వస్తాయన్నారు. అనంతపురం జిల్లాలో అక్కడక్కడ కొన్ని చదురు మొదురు సంఘటనలు మినహా ఎన్నిక మొత్తం జిల్లాలో సజావుగా సాగింది. ఇందుకు సహకరించి నజిల్లా ఎన్నికల అధికారులకు, నియో జకవర్గాల్లో ఉన్నటువంటి పోలింగ్ అధికారులకు, సిబ్బందికి ముఖ్యంగా పోలీసు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.



వెంకటశివుడు యాదవ్

## కమ్మూరులో ఘనంగా పెద్దమ్మ మారెమ్మల పరుష

**- శాస్త్రోక్తంగా ముగిసిన హోమం యజ్ఞం**

**- నేడు బోనాల జాతర.. భారీగా తరలిరానున్న జన్నం**



గ్రామ దేవతల అమ్మవారిని అలంకరించిన దృశ్యం



భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన గ్రామ ప్రజలు

కూడేరు, మే 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని కమ్మూరు గ్రామంలో పెద్దమ్మ..మారెమ్మల పరుష గత రెండు రోజులుగా ఘనంగా జరుగుతుంది. మంగళవారం అమ్మవారి దేవాలయంలో శాస్త్రోక్తంగా హోమం, యజ్ఞం కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. 15వ తేది బుధ వారం బోనాల జాతర నిర్వహిస్తున్నట్లు కమ్మూరు గ్రామ పెద్దల గ్రామ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగాగాక బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని గ్రామ పెద్దలు తెలిపారు. భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్న పెద్దమ్మ మారెమ్మలను దర్శించుకుని అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని గ్రామ సర్పంచు చిన్నరంగారెడ్డి కోరారు.

## తాడిపత్రిలో ఓటమి భయంతోనే వైసీపీ దాడులు

**- మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు**

అనంతపురం, మే 14 ప్రభాతవార్త బ్యూరో

తాడిపత్రి పట్టణంలో టిడిపి సీనియర్ నాయకుడు సూర్యముని ఇంటపై వైసీపీ గూండాలు దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొ న్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. స్థానిక ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ గూండాలు దాడిలో పాల్గొ నడానికి ఆయన తీవ్రంగా ఖండి ంచారు. మున్సి పల్ పట్టణంలో టిడిపి నాయకులకు రక్షణ లేకపోవడం ఆందోళన కలిగించే అంశం అన్నారు. రెండు రోజులుగా తాడిపత్రి పట్టణంలో వైసీపీ గూండాలు రెచ్చిపోయి దాడులకు తెగబడుతున్నా పోలీసులు ఎమ్మెల్యేపెద్దా రెడ్డిపై కఠిన చర్యలు ఎందుకు తీసుకోలే కపోతు న్నారని కాలవ ప్రశ్నిం చారు. ఓటమి భయంతో వైసీపీ నాయకులు భౌతిక దాడులకు దిగుతు న్నారన్నారు. తాడిపత్రిలో శాంతి భద్రతలకు తీవ్ర విఘా తం కల్గిస్తున్న వైసీపీ గూండాలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసు కోవాలని ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.



కాలవ శ్రీనివాసులు

## భక్తి శ్రద్ధలతో వాసవీ మాత నగర సంకీర్తన



నగర సంకీర్తనలో పాల్గొన్న వాసవీ భజన మండలి భక్తులు

అనంతపురం కల్చరల్, మే 14 ప్రభాతవార్త

ఆర్యవైశ్యుల కుల దేవత వాసవీ మాత నగర సంకీర్తన మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యింది. ఈనెల 18న వాసవీ జయంతి సందర్భంగా ఐదు రోజుల పాటు నగర సంకీర్తన చేపట్టడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు అనంతరం నగర సంకీర్తన కార్యక్రమం ప్రారంభమయింది. పాతవూరు అమ్మవారి శాల నుండి ప్రారం భమయిన సంకీర్తన విద్యుత్ కార్యాలయం, సున్నపుగేరు, గాంధీ సర్కిల్ మీదుగా తిరిగి అమ్మవారి శాల వద్దకు చేరుకుంది. అమ్మవారి చిత్రప ట ంతో చేపట్టిన ఊరేగింపులో సర్వ దేవతల భజనలు, కీర్తనలు పాడుతూ భక్తులు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవీ భజన మండలి పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రోజు ఉద యం 6-30 గంటల నుంచి 7-30 వరకూ జరిగే ఈ కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. కొత్తవూరు, పాతవూరు అమ్మవారి శాలల్లో వాసవీ జయంతి నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో శ్రీధర్, ఆదినారాయణ, శ్రీనివాసులు, జి.హరిక్రిష్ణ, బాలాజీ, రమేష్, గుప్త, సురేంద్ర, చంద్రశేఖర్, మహేష్, వేణు, రమేష్, కృష్ణమూర్తి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే వైసీపీ విజయానికి దోహదం

**- జిల్లాలో ఎంపి, ఎమ్మెల్యే స్థానాలను గెలవబోతున్నాం**

**- జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య**

అనంతపురం సిటీ, మే 14 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి అందించిన సంక్షే మం, చేసిన అభివృద్ధి ఎన్నికల్లో విజయానికి దోహద పడ్డాయని, అనంతపురం పార్లమె ంట్ అభ్యర్థి శంకర్‌నారాయణ, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహ య్యలు ధీమా వ్యక్తం చేశారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో మంగళవారం వారు విలేకర్ల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్య మంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాల సంక్షేమ ంతోపాటు అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. సోమవారం జరి గిన ఎన్నికల్లో అన్ని వర్గా లప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని వైసీపీకి అండగా నిలిచారన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్నికుట్రలు చేసినా ప్రజలంతా వాటిని తిప్పికొట్టి వైసీపీకి అండగా నిలిచారన్నారు. అనంతపురం పార్లమెంట్ స్థానం తోపాటు అన్ని ఎమ్మెల్యే స్థానాలు గెలవబోతున్నామని, మరోమారు ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిప్రమాణ స్వీకారం చేస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో సహకరించిన ప్రతి ఒక్కరికీ వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో ఎస్సీ సెల్ రాష్ట్రకార్య దర్శి పె న్నోబిలేసు, వైసీపీ సీనియర్ నేతలు తాడిపత్రి మార్కెట్‌యార్డు చైర్మన్ హరినా థ్‌రెడ్డి, కూడేరు మండల వైసీపీ ముఖ్యనేత హరీష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శంకర్‌నారాయణ, పైలా

## రెన్యువల్ కోసం పోటెత్తిన రైతులు

అమడగూరు, మే 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు భూ మి రెన్యువల్ కోసం వచ్చిన రైతులతో పోటెత్తింది. గత మూడు రోజులు వరుసగా సెల వులు రావ దంతో రెన్యు వల్ కోసం వచ్చిన రైతు లతో మంగళ వారం బ్యా ంకు పోటెత్తింది. రెన్యువల్ కోసం వందలాది మంది రైతులు తరలివ చ్చారు. అయితే బ్యాం కులో సరైన సం ఖ్యలో అధికారులు, సిబ్బంది లేకపోవడంతో ఏకపక్షంగా వ్యవహ రిస్తూ బ్యాం కు సీనియర్ అసిస్టెంట్ రవికుమార్ అందరిని ఆకట్టుకుని రైతు సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించే విధంగా బ్యాంకు సిబ్బందితో పరిష్కా రం చేశారు. గత మూడు రోజులు సెలవులు రావడంతో హఠాత్తుగా రైతులు పెద్దసంఖ్యలో రావడంతో బ్యాంకులో ఉక్కిరిబిక్కిరి పడ్డారు. బ్యాంకు మేనేజర్ సలహాలతో అందరూ సురక్షితంగా రెన్యువల్ చేసుకుంటూ వెళ్లిపోయారు.



బ్యాంకులో పోటెత్తిన రైతులు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

అమడగూరు, మే 14 ప్రభాతవార్త

మండలంలోని చినగానపల్లి పంచాయతీలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కమ్మవారిపల్లి ఎంపిటిసి గంగలమ్మ మనవడు, వల్లిపి నారాయణ మూడవ కుమారుడు పవన్ (22) మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. వివరాలు ఇలా వున్నాయి. పవన్ కర్ణాటక నుండి చినగానపల్లికి వస్తుండగా చేలురికి వెళుతున్న బొలెరో వాహనం ఢీ కొనడంతో పవన్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం బాగేపల్లికి తరలించినట్లు బంధువులు తెలిపారు. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.



మృతి చెందిన పవన్

## తల్లిని హత్య చేసిన కొడుకు

కంబదూరు, మే 14 ప్రభాతవార్త

కన్న కొడుకే తల్లిని హతమార్చిన ఘటన కంబదూరు మండల పరిధిలోని వైసీ పల్లిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కుటుంబ కలహాల నేపథ్యంలో తల్లి అయిన సుంకమ్మను కొడుకు వెంకటేష్ మంగళవారం గ్యాస్ సిలిండర్‌కు కొట్టగా ఆమె తలకు తీవ్ర రక్త స్రావమై అక్కడికక్కడే మరణించింది. ప్రత్యక్ష సాక్షి సుంకమ్మ భర్త రామదాసును విచారించగా తన కొడుకు వెంకటేష్ అనంతపురంలో కాపురం ఉంటాడని సాయంత్రం 6 గంటల సమయంలో ఇంటికి వచ్చి ఆమె తలను గ్యాస్ బండకు కొట్టి హత్య చేసినట్లు వెల్లడించారు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపడుతున్నట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.



మృతి చెందిన సుంకమ్మ

## శ్రీఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

తాడిపత్రిరూరల్, మే 14 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీకోనవీరాం జనేయ స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉదయం అర్చకులు స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు స్వామివారికి ఆకుపూజలు చేయిం చారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా శ్రీరంగ నాథస్వామి, శ్రీషిరిడి సాయి బాబాను దర్శించుకుని పూజలు ని ర్వహించారు. హాజరైన భక్తులు అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు.



ఆంజనేయస్వామిని అలంకరించిన దృశ్యం

# కర్ణాటక వార్తలు

## శ్రవణబెళగాళలో బాహుబలిని దర్శించుకున్న తమిళనాడు గవర్నర్ దంపతులు

శ్రవణబెళగొళ (హాసన్‌జిల్లా),మే14,ప్రభాతవార్త ప్రతినిధి : హాసన్‌జిల్లా చెన్నరాయ పట్టణ తాలూకాలోని శ్రవణబెళగొళ పర్వతంపై విరాజి ల్లుతున్న జైన తీర్థంకరుడు బాహుబలి విగ్రహం వద్ద మంగళవారం మధ్యాహ్నం తమిళనాడు గవర్నర్ ఆర్.రవి దంపతులు సందర్శించి పూజలు జరిపారు. ఈసం దర్భంగా శ్రవణబెళగొళ జైన మఠం గురిం చి జైనమఠం స్వామీజి అభినవ చారుకీర్తి భట్టారక స్వామిజి తమిళనాడు గవర్నర్‌కు తెలియజేశారు. తాను ఇంతకుముందే శ్రవ ణబెళగొళ బాహుబలి గురించి చదివానని ఇపుడు కళ్లార ఈ విగ్రహాన్ని చూస్తునట్లు చెప్పారు. వచ్చే 2030 సంవత్సరంలో జరిగే బహుబలి మహామస్తకాభిషేకానికి తాను కుటుంబం సమేతంగా హాజరు అవుతామని తమిళనాడు గవర్నర్ చెప్పా రు. అంతకుముందు తమిళనాడు గవర్నర్‌ను స్వామీజి సత్కరించారు.



బాబుబలి విగ్రహం వద్ద తమిళనాడు గవర్నర్ ఆర్.రవి దంపతులు.

## ఉడుపిజిల్లాలో పిడుగుపాటుకు యువకుడు మృతి :

ఉడుపి,మే14,ప్రభాతవార్త ప్రతినిధి : ఉడుపి జిల్లా కుందాపుర తాలూకా సిద్దాపుర గ్రామంలో మంగళవారం సాయంత్రం పిడుగుపడి ఒక యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సిద్దాపుర గ్రామానికి చెందిన సురేష్‌శెట్టి (35) అనే వ్యక్తి అక్కడి బజారులో నడుచుకుంటూ వెళుతుండగా ఉన్నట్టుండి ఉరుములు ఉరిమి పిడుగు పడింది. పిడుగుపాటుకు సురేష్‌శెట్టి స్థలంలో మృతి చెందారు. ఈమేరకు గ్రామస్తులు కూడా తెలియజేశారు.

## రాహుల్ తరపున రాయ్‌బరేలిలో ప్రచారం చేయనున్న డికె.శివకుమార్

బెంగళూరు,మే14 ,ప్రభాతవార్త ప్రతినిధి : కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాం ధీ పోటీచేస్తున్న రాయ్ బరేలి లోక్‌సభ నియోజక వర్గంలో రెండు రోజుల పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు తాను ఉత్తర ప్రదేశ్‌కు వెళుతున్నట్లు ఉపము ఖ్యమం త్రి డికె.శివకుమార్ వెల్లడిం చారు. ఆయన మంగళ వారం బెంగళూ రులో ఈమేరకు విలేక రులతో మాట్లా డారు. రాహుల్ పోటీచేసే రాయ్ బరేలి నియోజ కవర్గానికి త్వర లో పోలింగ్ జరగనుంది. అందుకోసం తాను రెండురోజులు రాహుల్ వెంట ఎన్ని కల ప్రచారంలో పాల్గొంటానని తెలిపారు. ఈకారణం చేత ఈనెల 15న తన జన్మది నోత్సవాన్ని అభిమానులు ఆచరించకూడదని మనవి చేశారు. కర్ణాటకలో కరవు నెలకొని ఉంది. ఈకారణం చేత తన జయంతిని ఆచరించటం లేదని చెప్పారు.



రాహుల్‌గాంధీ డికె.శివకుమార్

## లోక్‌సభ ఫలితాలు వచ్చాక కర్ణాటక బిజెపిలో ముసలం పుట్టనుంది : సిద్దరామయ్య

బెంగళూరు,మే14,ప్రభాతవార్త ప్రతినిధి : వచ్చే జైన్3న ప్రకటించే లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం కర్ణాటక బిజెపిలో నాయకత్వానికి వ్యతిరే కంగా భారీఎత్తున అసమ్మతి లేవనుందని ముఖ్యమంత్రి సిద్దరామ య్య చెప్పారు. ఆయన మంగళవారం ఈమేరకు సామా జిక మాధ్యమం ఎక్స్ లో తన అభిప్రాయాన్ని వెల్లడిం చారు. లోక్‌సభ ఎన్ని కల్లో బిజెపి పూర్‌షో నడిపితే దాని ప్రభా వం బిజెపి నాయకత్వంపై కనిపిం చనుంది. ఈసారి ఎన్నికల్లో పాతవా రిని సిట్టింగులను పలువురిని తొలగించిన బజెపి ఎన్నికల ఫలితాల తరువాత భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందని చెప్పారు. ఈసారి ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ బాగానే సీట్లను రాబట్టుకుంటుందని చెప్పారు.



.ముఖ్యమంత్రి సిద్దరామయ్య

## బెంగళూరు శాంతినగర్ బస్సుడిపోలో ఎమర్జెంట్ సమ్మెకు దిగిన బస్సు డ్రైవర్లు

బెంగళూరు,మే14,ప్రభాతవార్త ప్రతినిధి : బెంగళూరు నగరంలోని 3వ నెంబర్ బస్సుడిపో శాంతినగర్‌లో మంగళవారం ఉదయం విద్యుత్‌బస్సుల డ్రైవర్లు ఉన్నట్టుండి సమ్మెకు దిగారు. దీంతో సుమారు 136 విద్యుత్ బస్సులు నగరరోడ్ల మీదకి సంచారానికి రాలేదు. ఈ విద్యుత్ బస్సులను నడుపుతున్న డ్రైవర్లు తాత్కాలిక వేతనాలపైన సేవలందిస్తుండటంతో వీరికి సకాలంలో జీతాలు ఇవ్వకపోవటంతో సమ్మెకు దిగినట్లు డ్రైవర్లు చెప్పారు. పలు నెలలుగా తమను కాంట్రాక్టు సిబ్బందిగా పరిగణించిన బిఎంటిసి ఇటీవల తమ వేతనాలను సకాలంలో అందచేయాలని మనవి చేసినా పట్టించుకోక పోవటంతో తమకు వేరే దారిలేక సమ్మెకు దిగామని చెప్పారు. దీంతో ఆర్టీసి అధికారులు స్థలానికి హాజరై బస్సు డ్రైవర్లకు నచ్చజెప్పినా కూడా ఫలితం లేక పోవటంతో చివరికి రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి బస్సు డ్రైవర్లకు వెంటనే జీతాలు అందిస్తామని హామి ఇవ్వటంతో విద్యుత్ బస్సులు రోడ్డెక్కాయి.

## రాయచూరు జిల్లాలో అన్నభాగ్య బియ్యం లారీ బోల్తా :

రాయచూరు,మే14,ప్రభాతవార్త ప్రతినిధి : రాయచూరు జిల్లా మాన్వి తాలూకా మాన్వి పట్టణం ఊరిబయట మంగళవారం ఉదయం అన్నభాగ్య రేషన్ బియ్యం లోడుతో వెళుతున్న ఒక లారీ అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈప్రమాదంలో లారీలోడులో ఉన్న బియ్యం బస్తాలు రోడ్డుపక్కన గుంతలో పడిపోయాయి. ఈ సమాచారం తెలుసుకున్న పౌరసరఫరాశాఖ అధికారులు స్థలానికి చేరుకుని అన్నభాగ్య బియ్యం బస్తాలను వేరే లారీలోనికి ఎక్కించి అక్కడనుంచి తరలించారు. ఈ బియ్యం బస్తాలు వేరేచోటు నుంచి అక్రమంగా రవాణా అవుతున్నాయని పోలీసులు తెలిపారు. బియ్యం బస్తాలను రెవెన్యూఅధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటివలువ లక్షల రూపాయలల్లో ఉందని అధికారులు చెప్పారు.

## సర్కారీబడిలో పదోతరగతిలో అత్యధికమార్కులు పొందిన విద్యార్థినికి 5లక్షల బహుమతిని ఇచ్చిన ఉపముఖ్యమంత్రి :

బెంగళూరు,మే14,ప్రభాతవార్త ప్రతినిధి :ఈసారి వెలువడన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కర్ణాటకలో అతిహెచ్చు మార్కులు 625గాను 625మార్కులు పొందిన బాగలకోట జిల్లా మురార్జీదేశాయి సర్కారు బడి విద్యార్థిని అంకితా బసప్పకు ఉప ముఖ్యమంత్రి డికె.శివకుమార్ మంగళ వారం బెంగళూరులో 5లక్షల రూపా యల బహుమతి చెక్కును అందచే శారు. తన నివాసం జరిగిన కార్యక్రమ ంలో అంకితాకు 5లక్షల రూపాయలను మండ్యజిల్లా మూడోర్యాంకు పొందిన నవనీత్‌కు 2లక్షల రూపాయల చెక్కు లను అందచేశారు. ప్రభుత్వ పాఠ శాల ల్లో చది విన ఈవిద్యార్థులు కర్ణాటకకు వన్నె తెచ్చారని చెప్పారు. కర్ణాటకలో సర్కారు బడుల స్థాయిని పెంచి అత్యుత్తమ విద్యను గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు అందించే లక్ష్యంతో తమ సర్కారు పనిచేస్తుదని చెప్పారు. బెంగళూరు మండ్య జిల్లాల్లో ఇప్పటికే కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటి (సిఎస్ఆర్) నిధులతో 200పాఠశాలను అప్‌గ్రేడ్ చేస్తున్నామని తెలిపారు. వచ్చే రోజుల్లో అన్ని జిల్లాల్లో ఇలాంటి కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. అధిక మార్కులు సంపాదించిన విద్యార్థులను అభినందించారు.



విద్యార్థిని అంకితాకు 5లక్షల చెక్కును ఇస్తున్న ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్.

## కర్ణాటకలో ఒక్కలిగ ఓట్లను చీల్చేందుకే బిజెపి చేత పెన్‌డ్రైవ్‌ల పంపిణీ : మండ్య ఎంఎల్ఎ ఆరోపణలు :

మండ్య,మే14,ప్రభాతవార్త ప్రతినిధి : కర్ణాటకలో లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున వాలిన ఒక్కలిగ ఓటర్లను చీల్చేందుకే బిజెపి పథకం పన్ని ప్రజ్వల్ రేవణ్ణ అశ్లీల విడియోలను పంచిందని మండ్య కాంగ్రెస్ ఎంఎల్ఎ రవికుమార్ గణిగ ఆరోపించారు. ఆయన మంగళవారం మండ్యలో విలేకరులతో మాట్లాడుతూ దేవెగౌడ వెంట ఉన్న ఒక్కలిగులను తమవైపు తిప్పుకునేందుకు బిజెపి పన్నిన దుష్ట పన్నాగం ఇదని ఆరోపించారు. సిట్ పోలీసులు హాసన్ మాజీ ఎంఎల్ఎ అనుచరులను ఇటీవల అరెస్టు చేయటం పట్ల స్పందిస్తూ బిజెపి నాయకులే పెన్‌డ్రైవ్‌లను పంచారని చెప్పారు. తమ పైకి వచ్చిన ఆరోపణల నుంచి తప్పించుకునేందుకు ఇతర నాయకులపై బురద చల్లుతున్నారని చెప్పారు. బిజెపి నాయకులను సరిగ్గా విచారణ జరిపితే అస్సలు నిజాలు బయటపడతాయని చెప్పారు. పెన్‌డ్రైవ్‌ల బహిరంగ పరచటం వెనుక హాసన్‌జిల్లా జెడిఎస్ బిజెపి నాయకుల గొడవలు కారణమని ఆరోపించారు. బిజెపి నాయకుడు దేవరాజేగౌడ అరెస్టుతో నిజాలు బయటకు వస్తున్నాయని చెప్పారు.

## ప్రజ్వల్ పెన్‌డ్రైవ్‌లను పంచిన పెద్ద తిమింగాన్ని పట్టిస్తా : హెచ్‌డి.కుమారస్వామి

బెంగళూరు,మే14,ప్రభాతవార్త ప్రతినిధి : తన సోదరుడి కుమారుడి అశ్లీల విడియోలను బాహాటంగా పంచిన పెద్ద తిమింగాన్ని త్వరలో పట్టుకు ంటానని అన్ని నిజాలు బయటపె డతామని మాజీ సిఎం కుమార స్వామి చెప్పారు. ఆయన మంగళ వారం బెంగళూరులో తన సోదరుడు జైలునుంచి విడుదలైన సందర్భాన్ని పురస్కరించుకుని మిడియాతో మాట్లాడారు. ప్రజ్వల్ కేసును దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు ఇంతవరకు ఈ అశ్లీల విడియోలను పంచిన వ్యక్తులను అరెస్టు చేయలేదని ఆరోపించారు. ఈ కేసులో అనేకమంది మహిళలు ఉన్నట్లు విడియోల ద్వారా వెల్లడి అవుతోంది. సర్కారుకు ఈ మహిళల ప్రాణాలను మానాలను రక్షించేందుకు ఎలాంటి చొరవ చూపటంలేదని ఆరోపించారు. అశ్లీల విడియోలు తీసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని కోరారు. అయితే ఈ విడియోల పంపిణి వెనుక ఉన్న బడానాయకుడి బండారాన్ని త్వరలో బయటపెడతానని చెప్పారు. సిట్ దర్యాప్తు సరైన దారిలో జరగటం లేదన్నారు. దర్యాప్తు మొత్తంగా ఏక పక్షంగా జరుగుతోంది. మహిళ కిడ్నాప్ కేసును సాకుగా చూపి తన సోదరుడు హెచ్‌డి.రేవణ్ణను సిట్ పోలీసులు అన్యాయంగా బంధించారు. మాజీ ప్రధాని దేవెగౌడ కుటుంబాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు కొందరు నాయకులు కుట్ర పన్నారు. వాటి ఆటలు కొనసాగవని చెప్పారు. మాజీ ప్రధాని దేవెగౌడ తన 60సంవత్సరాల రాజకీయ జీవితంలో ఇలాంటి ఆటుపోట్లను ఎన్నో తిన్నారని వాటిని తట్టుకుని నిలబడ్డారని చెప్పారు. కాగా కుమారస్వామి ఆరోపణలకు ఉపముఖ్యమంత్రి శివకుమార్ బదులిస్తూ తన మీద కూడా చాలా ఆక్రమాల ఆరోపణలు వచ్చాయని వాటిని ధైర్యంగా ఎదిరించానని చెప్పారు. ప్రజ్వల్ కేసుకు తనకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. తాను ఎవరిమీద రాజకీయంగా కక్ష తీర్చుకోవటం లేదని స్పష్టీకరిం చారు. మాజీ మంత్రి రేవణ్ణను తాను టార్గెట్ చేయలేదని చెప్పారు. నిజం నిలకడమీద తెలుస్తుంది. చట్టం దృష్టిలో అందరూ సమానమే అని చెప్పారు. కుమారస్వామి పెద్ద తిమింగాల్ని పట్టుకుంటే చూడాలని ఉందని ఛలోక్తి విసిరారు.



మాజీ సిఎం హెచ్‌డి.కుమారస్వామి

## కరవు సాయాన్ని పాతబాకిలకు జమచేస్తున్న బ్యాంకులు :ఉత్తరకర్ణాటకలో

**రైతులకు తప్పని కష్టాలు**

యాదగిరి,మే14,ప్రభాతవార్త ప్రతినిధి : కర్ణాటక సర్కారు గత మూడు నాలుగు రోజులుగా రైతుల ఖాతాలకు జమచేస్తున్న కరవుసాయం పంటనష్టం సొమ్మును పలుచోట్ల బ్యాంకులు రైతుల పాత బకాయిలకు సరిపుచ్చుకోవటంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారు. యాదగిరి జిల్లా వజ్జల్ గ్రామానికి చెందిన కృష్ణా ప్రగతి బ్యాంకు ఇలా సర్కారు నుంచి రైతుల ఖాతాలకు జమ అయిన పంటనష్ట పరిహారాన్ని తమ పాత బకాయిలకు తీసుకోవటంతో రైతులు ఏమీ చేయలేక దిక్కులు చూస్తున్నారు. సిద్దాపుర గ్రామానికి చెందిన 45మంది రైతుల ఖాతాలకు పడిన కరవు సాయం సొమ్మును బ్యాంకు అధికారులు పాత బకాయిలకు సరిపుచ్చుకోవటంతో రైతులు ఈసారి పంటల సాగుబడికి సొమ్ములేక దిక్కులు చూస్తున్నారు. ఇప్పటికే కల్బుర్గి జిల్లా ఇంఛార్జ్ మంత్రి ప్రియాంక్ ఖర్గే బ్యాంకు అధికారుల మీటింగులో ఈసారి రైతుల పంట బకాయిలను బలవంతంగా వసూలు చేయకూడదని ఆదేశించారు. ఈ ఆదేశాలను పెడచెవిన పెట్టిన ప్రవేట్ బ్యాంకులు రైతుల సొమ్మును బలవంతంగా బ్యాంకులకు వెనక్కి తీసుకుంటున్నారు. ఈ విషయం పట్లరెవెన్యూ అధికారులు ప్రభుత్వానికి తెలియజేయాలని రైతులు కోరుతున్నారు. ఇదే మాదిరిగా యాదగిరి జిల్లాలో పలుచోట్ల బ్యాంకు మేనేజిమెంట్లు రైతుల నుంచి బలవంతంగా బకాయిలను వసూలు చేస్తున్నారని సమాచారం అందింది.

## బెళగావిజిల్లాలో గాలివానలకు అనేకచోట్ల ఇళ్లకు నష్టం

**: ఇంటిపైకప్పులు ఎగిరిపోయాయి**

బెళగావి,మే14,ప్రభాతవార్త ప్రతినిధి : బెళగావిజిల్లాలో గత రెండురోజులుగా కురుస్తున్న వానలకు మంగళవారం జోరుగాలి తోడుకావటంతో అథణి పట్టణంలో 75కు పైగా ఇళ్ల పైకప్పులు గాల్లో ఎగిరిపోవటం 100కు పైగా కరెంటు స్తంభాలు విరిగిపడిపోవటంతో పట్టణంలో చాలాభాగం చీకటి మయం అయ్యింది. జిల్లా వ్యాప్తంగా ఈసారి వర్షాలు బాగా కురుస్తుండటంతో ప్రజలు ఊహించని రీతిలో కష్టాలకు గురయ్యారు. పేదలు నివసిస్తున్న బస్తీల్లో సిమెంటు రేకుల ఇళ్ల పైకప్పులు ఇనుప రేకుల షెడ్లకు భారీ నష్టం సంభవించింది. ఇలాంటి సమయ ంలో రెవెన్యూ అధికారులు ప్రజలకు అందుబాటులో లేకపోవటం కూడా విమర్శ లకు లోనైంది. అథణి పట్టణంలో కూలి కార్మికులు నివసించే చోట్ల గాలివానలకు పెద్దగా ఆస్తినష్టం సంభవించింది. పలుచోట్ల మట్టిగోడల ఇళ్లు నేలకూలాయి.

# అనంతపురం క్రికెట్ లీగ్-సీజన్-2

## - గేమ్స్‌ను ప్రోత్సహించడానికి జిల్లా లీగ్‌లు కీలకం

## - మాంచోఫేర్రర్ ఏపిఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్



మ్యాచ్‌ను ప్రారంభిస్తున్న మాంచో ఫెర్రర్



మాట్లాడుతున్న మాంచో ఫెర్రర్

అనంతపురం క్లాక్‌టవర్,మే 14,ప్రభాతవార్త: అనంతపురంలో లీగ్‌ను ప్రారంభించి రెండవసారి నిర్వహించడంవల్ల ఏపీఏ, బీసీసీఐ డోమెస్టిక్ సీజన్‌లో క్రీడాకారులు మంచి స్థితికి చేరుకుం టారని వినికిడి.ఏసీఏ సీజన్ 2లో నాలుగు నుండి ఐదు టీమ్ లకు ప్రమోచ్ చేశాము.ఏసీఏ ఆంధ్రా ప్రీమియర్ లీగ్- 2024 జూన్ 30 నుండి జూలై 13 వరకు నిర్వహిస్తోంది.రాబోయే ఏఎ ి ఎల్‌లో ఆటగాళ్ళు మత పనితీరును అద్భుతంగా ప్రదర్శించాలి.

అనంతపురం జిల్లాలో ఆర్డిటీ గ్రామీణ క్రికెట్ టోర్నమెంట్‌తో ప్రారంభమై పుట్‌బాల్,హాకీ,టెన్నిస్,ఆర్చరి,కబడ్డీ,జూడో తదితర క్రీడలను విస్తరిస్తూ 25 ఏళ్ళు ఆర్డిటీ సంస్థ పూర్తి చేసుకుంది.ఈ కార్యక్రమ ంలో ఏడిపిఏ అధ్యక్షులు పీఎల్ ప్రకాష్‌రెడ్డి,సెక్రటరీ మధు ఆచారి,ఆర్డిటీ డైరెక్టర్ పి.సాయికృష్ణ, ఏడిసిఏ జాయింట్ సెక్రటరీ భీమలింగారెడ్డి, కోషాధికారి ఫబ్బీర్ అహ్మద్, బీసీసీఐ లెవల్2 కోచ్ ఎం.శ్రీనివాసరెడ్డి,రంజీ ట్రోఫీ మాజీ ప్లేయర్ కేఎస్ షహబుద్దీన్, అనంత పురం మండల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కే.భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి టివి.చంద్రమోహా న్‌రెడ్డి, టీమ్ స్పాన్సర్లు డాక్టర్ సుప్రజ, హరీస్ యాదవ్,శ్రీనివాసులు, రామాంజి,కోచ్‌లు పి.మహేశ్వర్,ఆర్ కుమార్, ఆర్.ప్రవీణ్,షోయబ్,శంకర్ ధావన్ తదితరులు పాల్గొన్నారు.మి గ్రౌండ్‌లో ఫ్యామిలీ క్లబ్ వర్సెస్ ఇండియన్ సిక్సర్ మ్యాచ్ కాయిన్‌ను తిప్పడం ద్వారా మాంచో ఫెర్రర్ మ్యాచ్‌ను ప్రారంభించారు.

# ఉరవకొండతోపాటు రాష్ట్రంలోనూ వైఎస్సార్‌సీపీదే విజయం..!

## - ఓటమి భయంతోనే వైఎస్సార్‌సీపీ నాయకులపై కేశవ్ దాడులు చేయించాడు - చంద్రబాబు అబద్ధపు హామీలు, దుష్ప్రచారాలను ప్రజలు విశ్వసించలేదు - ఎన్నికల్లో పనిచేసిన అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు - విలేఖరుల సమావేశంలో వైఎస్సార్‌సీపీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, మే 14 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంతోపాటు రాష్ట్రంలోనూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదే విజయమని వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి మరో మారు ముఖ్యమంత్రి అవుతు న్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా జరిగాయని ఉరవకొండ నియోజకవర్గంలో దాదాపు 86శాతం ఓటింగ్ నమోదైం దన్నారు. ఉదయం పోలింగ్ ప్రారంభం నుంచే ప్రజలు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు ఉత్సాహంగా ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి జగన్ తమకు చేసిన మంచిని, అమలు చేసిన పథకాలను గుర్తుకు పెట్టుకొని ఓటు ద్వారా కృతజ్ఞతలు తెలుపుకు న్నారన్నారు. జగన్ మళ్లీ సీయం అయితేనే తమ కుటుంబాలు బాగుంటాయి, సంక్షేమం కొనసాగుతుందని భావించారన్నారు. చంద్రబాబు కూటమి అబద్ధపు హామీలు, దుష్ప్రచారాలను ప్రజలు నమ్మలేదన్నారు. నియోజక వర్గంలోనే గడిచిన ఐదేళ్ళలో వేల కోట్ల రూపాయలతో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు అందించడంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు నిర్విరామంగా పనిచేశారని ఎన్నికల్లో ఎంతో కష్టపడ్డారని కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎన్ని కల అధికారి, ఎస్పీ, ఉరవకొండ ఆర్వో, సిబ్బంది ఎన్నికలు పకడ్బందీ ఏర్పాట్లు చేసి ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా చేశారని ధన్య వాదాలు తెలిపారు. టీడీపీ పార్టీ ఏకపక్షంగా, అప్రజాస్వామికంగా పోలింగ్ చేసుకునే కౌకుంట్ల పంచాయతీతోపాటు మరో 13 సమస్యాత్మక గ్రామాల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా వాస్తవాలను ఈసీ దృష్టికి తీసుకెళ్లి స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించగలిగామన్నారు. వై.రాంపురం లాంటి గ్రామంలో వైఎస్సార్‌సీపీ జండా కట్టిన సూరప్పను హత్య చేసిన వారిని కేశవ్ పోలింగ్ ఏజెంట్లుగా కూర్చోబెట్టారని వారి ద్వారా ఓటర్లను బెదిరి ంచి, డబ్బులు పంచి వెబ్ సీసీ కెమెరాల్లో మీరు ఎవరికి ఓటు వేశారో మా కు కనబడుతుందని బెదిరించారని, కొంత సేపు పోలింగ్ జరగనీయ కుం డా చేశారని ఆరోపించారు. వై.రాంపు రంలో అనేక మందికి ఓటు వేయడం కూడా రాదని పోలింగ్ అధికారులు చెప్పడంబట్టి ఇన్నాళ్ళు వారు ఓటు హక్కు వినియోగి ంచుకోలేదని తెలుస్తుండగా ఈసారి అవకాశం వచ్చిందని ఓటర్లు సంతోష పడ్డారన్నారు. ఓటమి భయంతో బెలుగుప్పలో కురుబ శివలింగప్ప, మారుట్ల-1వ కాలనీలో శ్రీనివాసులు ఇలా కొన్ని చోట్ల వైఎస్సార్‌సీపీ నాయకులపై టీడీపీ వారు దాడులు చేశారన్నారు. కేశవ్ గెలిచి ఐదేళ్ళు అందుబాటులో లేకపోవడం, పిటీషన్లతో బ్లాక్ మెయిల్ చేయడం, ఇండ్ల స్థలాల పంపిణీ జరుగకుండా కోర్టుకు వెళ్లి అడ్డుకోవడం లాంటి వాటిని ప్రజలు జీర్ణించుకోలేదని ఓటుతో సమాధానం చెప్పారన్నారు. ఈ సమావేశంలో కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ బి.తేజోనాథ్, ఎంపీపీ యం.నరసింహులు, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, పార్టీ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు సి.వి.వీరన ్న, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏ.సి.ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు, బెలుగుప్ప మండల కన్వీనర్ మచ్చన్న, సీనియర్ నాయకులు కరణం భీమరెడ్డి, బూదగవి ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# రఘువీరా శిఖండి రాజకీయాలు మానుకో..!

## - ఏదైనా ఎదురు ఎదురుగానే రాజకీయ చేస్తా శిఖండిగా కాదు - టిడిపి పార్టీ గెలుపు కోసం ప్రతి నాయకుడు కార్యకర్త తానే అభ్యర్థిగా కష్టపడ్డారు - రఘువీరా మీరు కళ్యాణదుర్గం, పెనుకొండలో మీరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు నీవు లోకలేనా..? - మడకశిర నియోజకవర్గంలో టిడిపి తరుపున నేను పోటీ చేసేమాత్రం నాన్ లోకలా..? - టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.ఎస్.రాజు



మాట్లాడుతున్న టిడిపి ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్.రాజు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, మే 14 ప్రభాతవార్త

మడకశిరలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ప్రతి నాయకు డు కార్యకర్త వారే అభ్యర్థులుగా కష్టపడి పని చేశారని టిడిపి పార్టీ గెలుపును ఎవరు అడ్డుకోలేరని టిడిపి ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్.రాజు పేర్కొన్నారు. మంగళవారం పట్ట ణంలోని యాదవ కళ్యాణ మండపంలో నిర్వహించిన పోలింగ్ సరళిపై సమీక్ష సమావేశంలో టిడిపి ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్.రాజు మాట్లాడుతూ.. మడకశిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను రాకముందే ప్రత్యర్థి పార్టీలు తనపై అసత్య ప్రచారాలు చేసి రౌడీ షీటర్‌గా క్రియేషన్ చేశారని తన మన స్తత్వం అలాంటిది కాదని తాను ఏదున్న నేరుగా మాట్లా డుతానని నీతి నిజా యితీగా పనిచేసే మీ అందరి మనసు గెలుచు కుంటా నన్నారు. అధికార పక్షంతోపాటు పార్టీ ఉనికిలేని పార్టీ నాయకుడు రఘు వీరారెడ్డి తనపై ఫేస్‌బుక్ వాట్సాప్‌లలో తన చంచాలతో అసభ్యకరంగా పోస్టింగ్‌లు పెట్టిం చారని వారిపై మండి పడ్డారు. తాను మడకశిరాకు వస్తే కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి వారిపై మండిపడ్డారు. తాను మడకశిరాకు వస్తే కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి పప్పులు ఉడకవని తాను నేరుగా పోరాటం చేస్తానన్న విషయం గతంలో అనేక మార్లు రఘువీరారెడ్డి నేరుగా చూశారని లేపాక్షి హరతోపాటు కళ్యాణ దుర్గంలో కూ డా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆయన మంత్రిగా ఉన్నప్పుడు తాను ప్రజల పక్షాన పోరాటాలు అప్పట్లోనే తనపై అక్రమ కేసులు నమోదు చేయించారని ఆయన అన్నారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి మాదిరిగా నేను ఎలాంటి అక్రమాలకు అవినీతికి పాల్పడనని ఏదైనా స్థానిక నాయకుల అభిప్రాయం మేరకు పనులు కానీ యువతి యువకులకు ఉద్యో గాల నియా మకాలలో కానీ అందరి నిర్ణయం మేరకు నిర్ణయాలు ఉం టాయన్నారు. రఘువీరారెడ్డి మీరు గతంలో వ్యవసా యశాఖ మంత్రిగా ఉన్న ప్పుడు మడకశిర నియోజకవర్గానికి ఎందుకు వక్క మార్కెట్, భూ హక్కు చట్టం కింద ఎస్సీ, ఎస్టీలకు భూములు ఎందుకు పంపిణీ చేయలే దని ప్రశ్ని ంచారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో తాగునీటి సమస్య ఉన్న సమయ ంలో దైవ స్వరూపుడైన పుట్టపర్తి సాయి బాబా కొన్ని మండలాలలో చెరువు లు సైతం తవ్వించి తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేశారని అలాంటి దైవ సంభూతుడైన సాయిబాబా మరణాన్ని కూడా నీవు రాజకీయంగా వాడు కోవాలని చూసిన వ్యక్తి నీవు కాదా రఘు వీరా అంటూ ఆయనపై అవాకులు చవాకులు పేల్చారు. మడకశిర నియోజక వర్గానికి నన్ను అభ్యర్థిగా పంపిన అధినేత చంద్రబాబు నారా లోకేష్‌లకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు త ెలియజేస్తున్నానన్నారు. టిడిపి పార్టీ కోసం కష్టపడిన నాయకులు, కార్యక ర్తలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని ఆర్థికంగా అభివృద్ధి సాధించే విధంగా పరిశ్రమలు తెచ్చి స్థానికంగా ఉపాధి కల్పించేందుకు ఆయన కృషి చేస్తానన్నారు. నియో జక వర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నన్ను ఒక కుటుంబ సభ్యుడిగా గుర్తించి నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి నాయకులకు కార్యకర్తలకు యువతకు శిరస్సు వంచి నమస్క రిస్తున్నానని ఆయన తెలి పారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లా డుతూ.. తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేష్‌ల నిర్ణయానికి అందరూ మడకశిర నియోకవర్గ ప్రజలు అధి స్తానం నిర్ణయాన్ని కట్టు బడి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెస్ రాజును మడక శిరకు పంపితే అభ్యర్థి విజయం కోసం ఏ మాత్రం ఆలోచించకుండా రాత్రి పగలు కార్యకర్తలు నాయకులు కష్టపడ్డారని వారి రుణం తీర్చుకోలేమన్నారు. ఎమ్మె ల్యే అభ్యర్థి ఎమ్మెస్ రాజుపై తప్పుడు ప్రచారాలు చేసిన ఎవరు నమ్మలేదని టిడిపి 15,000 ఓట్లతో టిడిపి పార్టీ అభ్యర్థి గెలవబోతున్నారని మీ అందరి కష్టం వల్లే సాధ్యపడింది అన్నారు. నియోజ కవర్గంలో ఉన్నటువంటి టిడిపి గెలుపు కోసం నాయకులకు కార్యక ర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని ఆయన తెలిపారు.

# ప్రజల అశయాలకు అనుగుణంగా కళ్యాణదుర్గం అభివృద్ధికి కృషి చేస్తా

## -ఎన్నికల్లో ఎంతో శ్రమకోర్చి సహనంతో ఓటు వేసిన ఓటరు దేవుళ్లకు కృతజ్ఞతలు

## -ఓటమి భయంతో వైకాపా శ్రేణులు టిడిపి కార్యకర్తలపై దాడులు చేస్తే సహించేది లేదు

## -పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి-దాడులకు పాల్పడినవారిపై చర్యలు తీసుకోవాలి



సమావేశంలో ప్రసంగిస్తున్న టిడిపి కూటమి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, మే 14 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం అభివృద్ధిపై తాను ఇచ్చిన హామీలకు స్పందించి తనపై ఎంతో నమ్మకం,విశ్వాసంతో ఓటు వేసి అదరించిన కళ్యాణదుర్గం ప్రజలందరికీ కృతజ్ఞతలని, వారి రుణం తీర్చుకోలేనిదని, ప్రధానంగా ప్రజలు, రైతులు కోరుకున్నట్లుగా బిటిపి-కుందుర్పి బ్రాంచ్ కెనాలు ద్వారా 114 చెరువులకు సాగునీరు అందించే కార్యక్రమానికి తొలి ప్రాధాన్యత ఇచ్చి నిర్దేశించిన సమయంలోనే పూర్తి చేస్తామని, అలాగే గ్రామీణ రహదారులను కూడా నిర్మించి మంచి ప్రయాణ సౌకర్యాన్ని కల్పించేందుకు కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు స్పష్టం చేసారు. మంగళవారం స్థానిక టిడిపి క్యాంపు కార్యాలయంలోని ప్రజావేదికలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలనకు నిరసనగా ప్రజలు పెద్దఎత్తున స్పందించి తెలుగుదేశం కూటమికి అత్యధికంగా ఓటు వేసారని, రాష్ట్రంలోనే ద్వితీయస్థానంలో ఓటింగ్ జరగడం చారిత్రాత్మకమని, తెలుగుదేశం పార్టీ కూటమే అధికారంలోకి వస్తుందని అశాభావం వ్యక్తం చేసారు. తెలుగుదేశం పార్టీ హామీగా ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాలతో పాటు కళ్యాణదుర్గం సమగ్రాభివృద్ధి కోసం తాను స్వయంగా రూపొందించుకున్న 12 అంశాల మ్యానిఫెస్టోను కూడా అమలు చేస్తామని, అందుకు అవసరమైన నిదులను సాధించుకునేందుకు కృషి చేస్తామన్నారు. కళ్యాణదుర్గంను అభివృద్ధి చేయడంతో పాటు యువతకు ఉపాధి,ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కూడా కృషి చేస్తామన్నారు.

**వైఎస్‌అర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడులకు తెగబడితే సహించేది లేదు. :-** ప్రశాంతతకు మారుపేరుగా ఉన్న కళ్యాణదుర్గం నియోజకవర్గలో వైఎస్‌అర్ కాంగ్రెస్ పార్టీ టిడిపి నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడుతూ రెచ్చగొడుతున్నారని, ఇలాంటి పరిస్థితులను సహించేది లేదని, చూస్తూ ఊరుకునేది కూడా లేదని, కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటామని ఎవరూ భయపడవద్దని అమిలినేని సురేంద్రబాబు భరోసా ఇచ్చారు. మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో ఘర్షణలో గాయపడిన మహిళలు కళ్యాణదుర్గం అసుపత్రిలో చికిత్సలు పొందుతుంటే వైకాపా మూకలు ప్రభుత్వ అసుపత్రికే వచ్చి మహిళల పట్ల సభ్యంగా, అమానుషంగా ప్రవర్తించి దాడులకు తెగబడితే కూతవేటులో ఉన్న డిఎస్‌పి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రజస్వామ్యంలో గెలుపు, ఓటములు సహజమేనని,అలాగని ఓటమి భయంతో తమ పార్టీ కార్యకర్తలపై దాడులు చేస్తే సహించేది లేదన్నారు.ఇప్పటికే ఎన్నికల కమీషన్‌కు, జిల్లా ఎస్పికి ఫిర్యాదు చేసామన్నారు. పోలింగ్ కేంద్రాలలో కూడా సరైన సిబ్బంది లేకపోవడంతో ఓటు వేసేందుకు వచ్చిన మహిళలు,ఓటర్లు అసౌకర్యానికి గురి అయ్యారని అరోపించారు.

**దేశ,విదేశాల నుండి ఓటు వేసేందుకు వచ్చిన వారందదరికీ కృతజ్ఞతలు :-** గతంలో ఎన్నడూలేని విధంగా దేశంలోని వివిద నగరాల్లో ఉన్న ఓటర్లుతో పాటు విదేశాల నుండి కూడా ఓటు వేసేందుకు విశేషంగా తరలివచ్చి అదరించిన ఓటరు దేవుళ్లందరికీ ప్రతే ్యక కృతజ్ఞతలని అమిలినేని పేర్కొన్నారు. ఓటు విలువను, అవశ్యకతను చాటిచెప్పడమే కాకుండా ఎంతో స్ఫూర్తిని నింపారని వారందరి అశయాలకు అనుగుణంగా పనిచేసి, కళ్యాణదుర్గం అభివృద్ధికి పాటుపడతామన్నారు.జూన్-4వ తేదిన జరిగే ఓట్ల లెక్కింపులో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రానుందని సర్వేలు స్పష్టం చేస్తున్నాయని, చంద్రబాబునాయుడు జూన్ 6,7 తేదిల్లో అధికారం చేపట్టబోతున్నారని అశాభావం వ్యక్తం చేసారు.

**జర్నలిస్టులకు ప్రశంసలు :** ఎన్నికల సమయంలో కళ్యాణదుర్గం జర్నలిస్టులు ఎంతో శ్రమకోర్చి ఎన్నికల సమాచారాన్ని ప్రజలకు అందజేయడంలో అలుపెరగని కృషి ప్రశంసనీయమన్నారు.మండుతున్న ఎండలను కూడా లెక్కచేయకుండా ప్రజలకు సమాచారాన్ని అందించడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయల సంఘం తాలూకా అధ్యక్షులు కరణం మల్లికార్జునబాబు, కళ్యాణదుర్గం మున్సిపల్ మాజీ చైర్మన్ వై.పి.రమేష్, మాజీ జడ్పిటిసి కొల్లాపురి, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పోలైన ఓట్లు 84.82%

## -అంతుచిక్కని అంచనాలతో నేతలు

## - గెలుపోటములపై ఎవరి ధీమా వారిదే...!

**శ్రీసత్యసాయిజిల్లా, మే 14, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఎన్నికల పోలింగ్ ముగిసి ఈవిఎంలను స్ట్రాంగ్ రూముల్లో భద్ర పరచడంతో జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లోని ఆయా పార్టీల నేతలు పోలింగ్ కేంద్రాల్లో జరిగిన ఓటింగ్ సరళి దృష్ట్యా గెలుపోటములను అంచనా వేసుకుంటున్నారు. తమకు ఏ పోలింగ్ కేంద్రాల్లో సానుకూల పవనాలు ఉన్నాయి? ఏ పోలింగ్ కేంద్రాల్లో వ ్యతిరేక పవనాలు వీచాయన్న అంచనాలతో గణాంకాలు సాగిస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా, స్థానిక నేతలతో అక్కడ జరిగిన పోలింగ్ సరళి, సంఘటనలు తెలుసుకుంటూ ఏ మేరకు పార్టీకి అనుకూలించాయో బేరీజు వేసుకుంటున్నారు. సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలలో శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా 84.82% పోలింగ్ నమోదైంది. గరిష్టంగా ధర్మవరం నియోజకవర్గం 290 పోలింగ్ కేంద్రాలలో 2,45,758 ఓట్లకు గాను 2,18,282 ఓట్లు పోలై 88.82% పోలింగ్ నమోదైంది. తరువాతిస్థానంలో మడకశిరలో 241 పోలింగ్ కేంద్రాలకుగాను 2,10,804 ఓట్లు ఉండగా 1,84,454 ఓట్లు పోలై87.50% నమోదైంది. వీరిలో పురుషులు 1,05,760 మందికిగాను 93487 మంది, మహిళలు 1,05,043కు గాను 91,037 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 158 పెనుకొండ నియోజవకర్గంలో 265 పోలింగ్ కేంద్రాలలో 2,35,986 ఓట్లకుగాను 2,05,213 ఓట్లు పోలై 86.96%, 159 పుట్టపర్తి నియోజకవర్గంలో 2,11,062 మంది ఓటర్లకుగాను 1,83,083 ఓట్లు పోలై 86.27%, వీరిలో 1,04,164 మంది పురుష ఓట్లు ఉండగా 90,962 మంది ఓటర్లు, 1,06,886 మంది మహిళా ఓటరుల ఉండగా, 91,126 మంది మహిళా ఓటర్లు, 12 మంది ట్రాన్స్ జెండర్లకుగాను 5 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 155 రాప్తాడు నియోజకవర్గంలో మొత్తం 2,50,571 ఓట్లు ఉండగా 213010 ఓట్లు పోలై 85.01శాతం, 161-కదిరి నియోజకవర్గంలో 281 పోలింగ్ కేంద్రాల యందు 2,53,420 ఓటర్లు ఉండగా2,06,205 ఓట్లు పోలై 81.37% నమోదైంది. వీరిలో పురుషులు 1,24,650 మందికి గాను 1,02,409 మంది మహిళలు 1,28,762 మందికి గాను 1,03,789 మంది, ఇతరులు 8 మందికిగాను 7 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కనిష్టంగా హిందూపురం నియోజకవర్గం నందు 253 పోలింగ్ కేంద్రాలలో 2,49,174 మంది ఓటర్లు ఉండగా, 1,93,882 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 77.81% పోలింగ్ నమోదైంది. వీరిలో పురుష ఓటర్లు 1,24,730 మందికి గాను 97,653 మంది, మహిళలు 1,24,425 మందికి గాను 96,246 మంది, ఇతరులు 19 మందికి గాను 6 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం హిందూపురం పార్లమెంట్ పరిధిలో 16,56,775 మంది ఓటర్లకు గాను 14,05,277 మంది ఓటర్ల తమ ఓటు హక్కు వినియోగించుకోగా 84.82% పోలింగ్ నమోదైంది. గెలుపుపై ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తూ ఓటింగ్ శాతం పెరగడంతో ప్రభుత్వ వ్యతిరేకత పనిచేసిందని ఒక వైపు తెదేపా వర్గాలు పేర్కొంటుండగా, మరో వైపు మహిళా మణులు పోలింగ్‌లో విరివిగా పాల్గొనడం ప్రస్తుత ప్రభుత్వం కొనసాగింపుకు శుభసూచకమని వైకాపా వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ క్రమం అంతుచిక్కని అంచనాలతో నేతలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వచ్చే నెల జూన్ 4వ తేది వరకు ఫలితాలు వెలువడాల్సి ఉండడంతో ఇంకా 21 రోజులు అంటే దాదాపు 500 గంటల పాటు ఇరు పార్టీల నేతల్లో ఉత్కంఠ కొనసాగనుంది.

# పురం వచ్చిన మంత్రాలయ పీఠాధిపతి

హిందూపురం టౌన్, మే 14 ప్రభాతవార్త

మంత్రాలయం శ్రీరాఘవేంద్రస్వామి ఆలయ పీఠాధిపతి శ్రీసుబుదేంద్ర తీర్థశ్రీపాదులు మంగళవారం హిందూపురం పట్టణానికి వచ్చారు. పట్టణ ంలోని కోట ప్రాంతంలో వున్న శ్రీరాఘవేంద్రస్వామి ఆలయంలో 50 సంవ త్సరాల సువర్ణ మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగవైభవంగా నిర్వహి ంచారు. ఆలయంలో శ్రీయోగ నరసింహస్వామి, శ్రీరాఘవేంద్రస్వామి వారికి పంచామృతాభిషేకం, స్వర్ణ రజిత వివిధ పుష్పాలతో అలంకరణ చేశారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రాలయం పీఠా ధిపతి మాట్లాడుతూ కష్టాల్లో వున్న ఎదుటి మనిషికి సహాయపడడమే మాన వత్వం అని భక్తులకు ఎన్ని కష్టాలు వచ్చినా స్వామివారిని స్మరిస్తే మంచి జరుగుతుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, తది తరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



.ప్రత్యేక అలంకరణలో స్వామివారు



పీఠాధిపతికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

# ధర్మవరం నియోజకవర్గంలో 88.82 శాతం ఓటింగ్ శాతం నమోదు

## - రిటర్నింగ్ అధికారి వెంకట శివరామిరెడ్డి వెల్లడి



రిటర్నింగ్ అధికారి వెంకట శివరామిరెడ్డి

ధర్మవరం రూరల్, మే 14 ప్రభాతవార్త

13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ధర్మవరం నియోజకవర్గంలో అసెంబ్లీకుగాను 88.83 ఓటింగ్ శాతం, నమోదు కాగా పార్లమెంట్‌కు సంబంధించిన 88.82 శాతం ఓటింగ్ నమోదు అయినట్టు ఆర్డిఓ, రిటర్నింగ్ అధికారి వెంకటశివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం సాయంత్రం అధజకారికంగా ఫలితాలను వెల్లడించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ధర్మవరం రూరల్ పరిధిలో పురుషులు 16,144 మంది, మహిళలు 15,896 మంది వెరసి 32,041 మంది ఓటు హక్కును సద్వినియోగం చేసుకోగా 92.71 శాతం నమోదు కావడం జరిగిందన్నారు. ఇదే తరహాలో ధర్మవరం పట్టణంలో పురుషులు 45,898, మహిళలు 46,882, తమ ఓటు హక్కును వినియోగించుకోగా 88.05 శాతం నమోదైంది. తాడిపత్రిలో పురుషులు 11,764, మహిళలు 11,552 ఓ ట్లు వేయగా, 91.26 శాతం నమోదైంది. ముదిగుబ్బలో పురుషులు 20,813, మహిళలు 20,596 తమ ఓటు హక్కును వినియోగించుకోగా 86.99 శాతం నమోదైంది. బత్తలపల్లిలో పురుషులు 14,391 మహిళలు 14,346 తమ ఓటు హక్కును వినియోగించుకోగా 87.99 శాతం నమోదుకావడం జరిగిందని తెలిపారు. మొత్తం నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో పురుషులు 1,21,764, మహిళలు 1,23,974 ఇతరులు 20 వెఎరసి 2,45,758 మంది ఓటర్లకు గాను 2,18,292 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. మొత్తం మీద నియోజకవర్గ వ్యాప్తంగా 88.82 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఆయన తెలియజేశారు.

# దాడులతో అట్టుడికిన తాడిపత్రి

( మొదటి పేజీ తరువాయి ) చేయిదాటి పోతోందని తెలుసుకున్న పోలీసు ఉన్నతాధికారులు ఎమ్మెల్యే అంగీకరించకపోయినా బలవంతం మీద వజ్రవాహనంలో బయటికి తెచ్చి అనంతపురం వైపు తరలించారు. 15 ఏళ్లలోపు పిల్లలు కూడా కళాశాల భవనాలు ఎక్కి రాళ్లు రువ్వడం చూసి ఎమ్మెల్యే అనుచరులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఎట్టకేలకు నాలుగు గంటల పాటు పోరాడిన తర్వాత పరిస్థితి పోలీసుల అదుపులోకి వచ్చింది. ఈ వరుస సంఘటనలతో తాడిపత్రిలో ప్రశాంతత ఎప్పుడు పూర్వవైభవం సంతరించుకుంటుందోనని స్థానికులు ఆందోళన చేస్తున్నారు.